నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శనివారం 10 జూన్ 2023
1

అటవీ జంతువు మాంసం పట్టివేత



ఒక్కరిపై కేసు నమోదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అటవీ జంతువులను వేటాడుతున్నారనే సమాచారం మేరకు కొయ్యూర్ రేంజ్ అధికారులు శుక్రవారం విస్తతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మండలంలోని గాధంపల్లి గ్రామంలో కొండగొర్రె మాంసాన్ని విక్రయిస్తున్న రవిందర్ ను అదుపులోకి తీసుకొని అతని వద్దనుండి ఒక ద్విచక్ర వాహనం, కత్తులు, కుచ్చులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు కొయ్యూరు రేంజ్ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్యప్రాణుల కు ఎలాంటి ప్రమాదం కల్పించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాసరెడ్డి, బీట్ అధికారులు పాల్గొన్నారు.

తాటి వనంలో మంటలు



నవతెలంగాణ-రేగొండ

రేగొండ గ్రామ శివారులోని తాటివనంకు నిప్పులు అంటుకున్నాయి అని రేగొండ గ్రామ సర్పంచ్ ఏడు నూతల నిషిధర్ రెడ్డి రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కి సమాచారం అందించడంతో, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వెంటనే పరకాల ఫైర్ స్టేషన్ అధికారులకు తెలియజేయడంతో వారు సంఘటన స్థలానిక చేరుకొని తాటి వనంలో మండుతున్న మంటలను అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగిందని తెలియజేశారు.మంటలు గ్రామం వైపు రాకుండా ముందస్తు సమాచారం అందించి సహకరించిన సర్పంచ్ మంటలను ఆర్పే క్రమంలో సహకరించిన గ్రామస్తులకు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిధన్యవాదాలు తెలియజేశారు.

ప్రతి ఇంట్లో సంక్షేమం.. ప్రతి ముఖంలో సంతోషం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పలు అభివద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల సర్వతో ముఖాభివద్ధికి పాటుపడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం తొర్రూరులో తొర్రూరు పెద్దవంగర మండలాలకు చెందిన లబ్ధిదారులు, పలువురికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, గొర్రెల పంపిణీ, బీసీ కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయంకు సంబంధించిన చెక్కులను అందజేశారు. తొర్రూరులో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు అందచేశారు. అనంతరం నియోజకవర్గంలోని తొర్రూరులో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రము ఏర్పడి పదేళ్లలోనే మన పథకాలు, అభివద్ధి వల్ల దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. 2014 నుండి 2023 మే మధ్య కాలంలో 12,71,839 నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద ఇప్పటి వరకు రూ 11,130 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్టు వివరించారు. 2018 నుంచి మే 2023 నాటికి 10 విడతల్లో 65,00,588 మంది రైతులకు 65,910.32 కోట్ల రూపాయలను పంట పెట్టుబడి సాయంగా అందజేసింది. రైతు బీమా ప్రారంభమైనప్పటి నుండి 2023 మే వరకు రూ. 5,383.83 కోట్లను ప్రభుత్వం బీమా ప్రీమియంగా చెల్లించింది. ఇప్పటివరకు 99,297 మంది రైతులు మరణించగా వారి కుటుంబాలకు రూ.4,964.85 కోట్ల బీమా అందిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రోజుకు కనీసం 3 లేదా 4 గంటల కరెంటు కూడా రాకపోయేది. దీంతో పంటలు ఎండిపోయి రైతులు విపరీతంగా నష్టపోయేవారు. నేడు 24 గంటలపాటు వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్ర తెలంగాణ అన్నారు. పుట్టడం నుండి మరణం దాకా సీఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా



చేసుకొని పల్లె ప్రగతి ద్వారా పల్లెలను కడిగిన ముత్యంలా చేస్తున్నామని మంత్రి తెలిపారు. అలాగే విద్యార్థుల ఉన్నతికి, మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు సంక్షేమ శిఖరాన నిలిచి ప్రగతి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఓ, ఆయా శాఖల అధికారులు, నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, మహిళలు, లబ్ధిదారులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో జూన్ 11న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లను చేసి సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వై వి గణేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ వై వి గణేష్, కలెక్టరేట్ ఏఓ విజయ భాస్కర్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జూన్ 11న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించే ఈ పరీక్షకు పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సిసి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 1931మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. రూట్ అధికారులు పరీక్షా మెటీరియల్ ను స్ట్రాంగ్ రూం నుండి పోలీస్



బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని అన్నారు. సీటింగ్ అరేంజ్మెంట్స్, రూం వారీగా హాల్ టికెట్స్ వివరాలను అభ్యర్థులకు కనబడే విధంగా ప్రదర్శించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 8-30 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, 10.15 నిమిషాల తర్వాత అనుమతి ఉండదని అన్నారు. అభ్యర్థుల హాల్ టికెట్లో ఫోటో ముద్రన కాకపోయినా చో , ముద్రణ సరిగా లేకపోయినా అభ్యర్థులు గెజిటెడ్ అధికారి అట్టేస్టేడ్ చేయించి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్‌లు చూపించి పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విధంగా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ అధికారులు, రెవెన్యూశాఖ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారా మాత్రమే అందరికి నాణ్యమైన విద్య అందుతుందని,విద్యవైద్యాన్ని ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాలకుర్తి, ఈరవెన్ను, గూడూరు, బమ్మెర గ్రామాల్లో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య ఆధ్వర్యంలో బడి మనదే బాధ్యత మనదే నినాదంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఖాళీలను భర్తీ చేయడంతో పాటు మౌలిక వసతులకు ఉద్దేశించిన మన ఊరు మన బడి ని అన్ని పాఠశాలలకు విస్తరింపచేయాలని డిమాండ్ చేశారు. మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ప్రభుత్వం విద్యవైద్యాన్ని ఉచితంగా నాణ్యంగా అందించినప్పుడు ప్రజల జీవన స్థితిగతులు మెరుగుఅవుతాయని అన్నారు. ప్రభుత్వపాఠశాలల బలోపేతం కోసం సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘంగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని అందులో భాగంగానే స్వచ్ఛందంగా టీఎస్ యుటిఎఫ్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉందని ,సమాజ భాగస్వామ్యం కూడా అవసరమని ,అందరూ ప్రభుత్వ పాఠశాలలు నిలబడడానికి కషిచేయాలని కోరారు. పాలకుర్తి మండలం నోడల్ అధికారి యాకయ్య మాట్లాడుతూ ప్రైవేట్ మోజులో పడి ప్రభుత్వ పాఠశాలలను దూరం చేసుకోవడం వల్ల విలువైన విజ్ఞానాన్ని కోల్పోతామని ,సుశిక్షులైన ,అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని ,తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లల భవిష్యత్తుకొరకు చేర్పించాలని కోరారు. అంతకు ముందు బడిబాట ను విజయవంతం చేయాలని ప్రచార జాత ద్వారా మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు ,జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, చిక్కుడు శ్రీనివాస్, ముషీర్ ఖాన్, గుగులోతు బలరాం నాయక్, చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నరసయ్య ,బచ్చన్నపేట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం కష్ణమూర్తి, జి కనకయ్య, సంఘం నాయకులునర్సయ్య,ఉప్పలయ్య,నవీన్ ,లలిత ,శేఖర్,కవిత,చంద్రకళ,నిర్మల, నర్సయ్య శ్రీనివాస్,కరుణాకర్, తోట వెంకట్, షాగ నరసయ్య , జత్రుత, రాము, హేమలత పాల్గొన్నారు .



జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయం

కాజీపేట జంక్షన్‌లో క్రీడాకారులకు ఘన స్వాగతం

నవతెలంగాణ-కాజీపేట

ఓరుగల్లు సాఫ్ట్ బాల్ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ ఆసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి సాంబశివరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ లో జూన్ 6, 7, 8వ తేదీల్లో జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో పాల్గొని పలు పతకాలను సాధించి, అనంతరం రైలులో శుక్రవారం కాజీపేట జంక్షన్ కు చేరుకున్న క్రీడాకారులకు ఆయన ఆధ్వర్యంలో పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. మిఠాయిలను పంపిణీ చేసి కోచ్ వినయ్, జాతీయ స్థాయి క్రీడాకారులు తాబేటి శ్రీకరన్, అఖిల్, విష్, విరి, విలున్నవ్‌లను అభినందించరు. అనంతరం ఆయన మాట్లాడారు అండర్ 11 ఏళ్ల విభాగంలో బాలుర జట్టు 2వ స్థానం, 13 ఏళ్ళ బాలుర,బాలికల విభాగంలో 3వ స్థానం సాధించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాఫ్ట్ బాల్ క్రీడాభివద్ధికి కషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాబేటి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, కోచ్ తాబేటి నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

బావిలో పడి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-రేగొండ



బావిలోపడి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని పెద్దంపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు పెద్దంపల్లి గ్రామానికి చెందిన బొద్దుల చిన్న సమ్మయ్య (80) వృద్ధాప్యం కావడంతో తన పనులను తాను చేసుకోలేక పోతున్నానని , జీవితంపై విరక్తి చెంది గురువారం అర్ధరాత్రి తన వ్యవసాయ భూమి వద్ద ఉన్న బావిలో పడి ఆత్మకు పాల్పడ్డాడు. కాగా కుటుంబ సభ్యులు సమ్మయ్య ఆచూకీ కోసం వెతకడంతో శుక్రవారం తన వ్యవసాయ బావిలో శవమై కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని వెలికి తీసి మృతుడి కుమారుడు సదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

మావోయిస్టుల ఇలాకాలో వైద్యశిబిరం

అనారోగ్యంపై దృష్టి పెట్టండి
ములుగు ఎస్పి గౌస్ ఆలం
అలుబాక వైద్యశిబిరంలో 1600మందికి వైద్యపరీక్షలు

నవతెలంగాణ-వెంకటాపురం

మావోయిస్టు ప్రభావిత ప్రాంతం మైన అలుబాక హైస్కూలు సమీపంలో ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ అనే సచ్చంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ములుగు ఎస్పి గౌస్ ఆలం హాజరై ప్రారంభించి మాట్లాడారు. మారుమూల ఏజన్సీ మావోయిస్టు ప్రభావిత ప్రాంతం గిరిజన ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఏజన్సీ గిరిజన ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. అనారోగ్యం సమస్య వచ్చినప్పుడు ప్రారంభంలోనే గుర్తించాలన్నారు.అప్పుడే వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం పొందినట్ల ఐతే ఆదిలోనే ఆరోగ్యం మెరుగు పడుతుంది అన్నారు.తద్వారా ఆరోగ్యం క్షినిచకుండా ఉంటుంది అని తెలిపారు. ఏజన్సీ ఆదివాసీల ఆరోగ్యం కోసం ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు. బీపీ,షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల కు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వద్దులకు కంటి పరీక్షలు ,ఎక్స్ రే, గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కొరకు ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పట్టణాల్లో వేల రూపాయలతో ప్రయివేట్ వైద్య శాల్లో నిర్వహించే ఈ వైద్య పరీక్షలు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా చేస్తున్నారు అన్నారు. ఈ పరీక్షలను అందరూ ఉపయోగించు కోవాలని సూచించారు. అలుబాకలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదీలక్ష్మి ,జడ్పీటీసీ పాయం రమణ తో కలసి ములుగు జిల్లా ఎస్పి గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్ కుమార్, ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. గిరిజన గ్రామాలకు చెందిన 1600 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అంద జేశారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షల కొరకు వచ్చిన వారికోసం



భోజన వసతి కల్పించారు. ఏజన్సీ ఆదివాసీ గిరిజనులతో కలిసి వారితో భోజనం చేశారు. ములుగు ఏజన్సీ మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలోని వెంకటాపురం సర్కిల్ పరిధిలో మావోయిస్టు కార్యక్రమాలకు పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నారని ములుగు ఎస్పీ గౌస్ ఆలం అన్నారు.అనంతరం వైద్యశిబిరం ఆవరణలో వేలేకర్లతో మాట్లాడారు.ఏ జన్సీలో మావోయిస్టుల ఏరివేతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అయినప్పటికీ మావోయిస్టులు కార్యకలాపాలను కొనసాగించడానికి అమాయక యువతను ప్రలోభాలకు గురిచేడ్తున్నారని అన్నారు.ఇటీవల మండలంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేశారు. మండలంలో యువత మావోయిస్టు పట్ల ఆకర్షితులు కావద్దని ,అసంగీక కార్యక్రమంలో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు పోలీస్ శాఖ తీసు కుంటుందని హెచ్చరించారు. డాక్టర్ జవహర్ కెన్నేడీ, డిఎస్పి డిసిఆర్‌బి సుభాష్ బాబు, సీఆర్పీఎఫ్ఏ 58 కమాండంట్ ధనసే లక్ష్య, ఏటూరునాగారం సిఐ రాజు, వెంకటాపురం సిఐ కాగితోజు శివప్రసాద్, వెంకటాపురం, కన్నాయిగూడెం,వాజేడు, పేరూరు ఎస్సై లు కొప్పుల తిరుపతి రావు, సురేష్,అశోక్,హరీష్,వైద్యాధికారి భవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడాలి

అధికారులపై కమిషనర్ ఆగ్రహం

నవతెలంగాణ-వరంగల్

బల్దియా అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్య వైఖరి వీడాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్దియా పరిధిలో పలు జంక్షన్లను ఆకస్మికంగా కమిషనర్ పరిశీలించి, అధికారులకు సుందరీకరణ పనులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరంలో 8 ప్రాంతాల్లో కొనసాగుతున్న జంక్షన్ల సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంజీఎం జంక్షన్‌కు ఒక పక్క డాక్టర్, నర్స్, పేషంట్ పైలాన్, మరో పక్క సఫాయి అన్నకు సలాం పైలాన్ ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కొత్తవాడ జంక్షన్‌లో కొండ లక్ష్మణ్‌బాపూజీ, చేనేతన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలని, వెంకట్రామ జంక్షన్, ఎస్ఎస్ఎం క్లబ్ జంక్షన్, ఏనుమా ముల బాలాజీ జంక్షన్‌లను పరిశీలించి జంక్షన్‌లకు కొత్త తరహా ఫౌంటెన్లను, శిల్పాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం స్మార్ట్ సిటీ కింద కరీంబాద్ ఫ్లైఓవర్ కీర్తి బార్ నుండి గవిచర్ల క్రాస్ రోడ్ వరకు మూడు కిలోమీటర్ల స్మార్ట్ రోడ్ పనులలో పురోగతి కనపడాలని అన్నారు. లేదంటే చర్యలు తప్పవని గుత్తేదారుడిని హెచ్చరించారు.



అనంతరం ఏనుమాముల లోని బాలాజీ నగర్‌లో స్మశాన వాటికను కమిషనర్ పరిశీలించి మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, కష్టారావు, సీపీ వెంకన్న, సీఎంహెచ్‌ఓ రాజేష్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్ కుమార్, స్మార్ట్ సిటీ పీఎం ఈ ఆనంద్ వోలెటి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నా చెల్లెల్లు మృతి

నాగారంలో విషాదం , బోరుమన్న గ్రామస్తులు
గుండెలవిసేలా తల్లి ఆర్థనాదాలు
పెద్ద దిక్కులేని కుటుంబంగా మిగిల్చిన విధి



నవతెలంగాణ-హసన్‌పర్తి/ధర్మసాగర్

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల నాగారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. శుక్రవారం ధర్మసాగర్ పోలీసు స్టేషన్ పరిధి రాంపూర్ రింగురోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అన్నా చెల్లెలు అక్కడికక్కడే మృతి చెందారు. 25 సంవత్సరాల క్రితమే తన భర్తను కోల్పోయి చిన్న పిల్లలను పెద్ద పెద్ద చదువులు చదివించి అల్లారు ముద్దుగా పెంచిన ఆ తల్లికి పిల్లలు దూరమవడంతో ఆ తల్లి గుండె బరువెక్కింది. ఒకే కుటుంబంలో ఇద్దరు ఎదిగిన పిల్లలను పోగొట్టుకున్న ఆ కుటుంబం పెద్ద దిక్కులేకుండా పోవడంతో ఆ తల్లి గుండెలవిసేలా కన్నీరు పెట్టడం స్థానికులను కలిచివేసింది. అంతేకాకుండా ఎంతో గొప్ప చదువులు చదువుకొని హైదరాబాద్‌లో కొలువులు చేస్తున్న ఆ పిల్లల మరణంతో నాగారం గ్రామంలో ఒక్కసారిగా విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పోరెడ్డి దేవెందర్‌రెడ్డిసుజాత దంపతులకు ఇద్దరు పిల్లలు. పెద్దవాడు సుమిత్‌రెడ్డి (28) కాగా కూతురు పూజితరెడ్డి (25). దేవెందర్‌రెడ్డి గత 25 సంవత్సరాల క్రితమే మృతి చెందగా సుజాత తన ఇద్దరు పిల్లలను కష్టపడి పెద్ద చదువులు



చదివించింది. సుమిత్‌రెడ్డి, పూజితరెడ్డి ఇద్దరు కూడా హైదరాబాద్‌లోనే ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటున్నారు. సెలవులు కావడంతో సుజాత తన ఇద్దరు పిల్లలను నాగారం ఇంటికి రమ్మని కబురు పెట్టింది. తల్లి పిలుపుతో సుమిత్‌రెడ్డి, పూజితరెడ్డిలు ఇద్దరు కలిసి తమ ద్విచక్రవాహనంపై హైదరాబాద్ నుంచి నాగారం బయలుదేరారు. మార్గం మధ్యలో ధర్మసాగర్ పోలీసు స్టేషన్ పరిధి రాంపూర్ రింగురోడ్డుపై ముందుగా వెళుతున్న లారీని వెనక నుంచి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం వేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి విషయం తెలిసిన ధర్మసాగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాలను ఎంజీఎం పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం నాగారంలోని తమ స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

'రాజ్యాంగం మనకేమిచ్చింది' పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-హన్మకొండ

శుక్రవారం రాజ్యాంగాన్ని రక్షించు కుందాం -మనువాద ఫాసిజాన్ని వ్యతిరేకిద్దాం అనే నినాదంతో భారత్ బచావో సదస్సు 'రాజ్యాంగం మనకేమిచ్చింది' అనే పుస్తకంను ప్రముఖ అంబేద్కర్ వాది జే బి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కర్నాటక ఎన్నికల్లో ప్రజలను చైతన్యపరిచి మనువాదులను ఓడించడంటంలో ఈ పుస్తకం ప్రముఖ పాత్ర వహించిందని అన్నారు ప్రతి ఒక్కరు ఈ పుస్తకం చదివి జన చైతన్యం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ పుస్తక ఆవిష్కరణలో రాంబ్రహ్మం , రవీందర్ ,నల్లెల్ల రాజయ్య, వెంగళ్ రెడ్డి ,ప్రవీణ్, సాయిని నరేందర్, వెంకట నారాయణ, బొట్ల బిక్షపతి ,ఘంటా రాంరెడ్డి ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





సంక్షేమ పథకాలకు సీఎం కేసీఆర్ పెద్ద పీట

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో ప్రజల అభివద్ధి సంక్షేమ పథకాల కి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జనగామ నియోజకవర్గ స్థాయి తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమం భ్రమరాంబ గార్డెన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్స్ ఇద్దరికీ 50 వేల చొప్పున, కులాంతర వివాహాలు చేసుకున్న మూడు జంటలకు రెండు లక్షల 50 వేల చొప్పున, గొర్రెల పంపిణీ ఆరు యూనిట్లు లక్ష 30 వేల చొప్పున, బీసీ రుణాలు లక్ష చొప్పున ఇద్దరికీ చెక్కుల పంపిణీ, ఇండ్ల స్థలాల పంపిణీ, చేసామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ఏపిడి నూరుద్దీన్, నియోజకవర్గస్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



కోతలు వద్దు రైతుల బాధలు తీర్చండి

జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ - ములుగు

ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లు కోతలువిధించవద్దని రైతుల బాధలు తీర్చాలని జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ రైస్ మిల్లర్లకు తెలుపుతూ అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ , సివిల్ సప్లై జిల్లా యంత్రాంగం అరవింద్ రెడ్డి, మేనేజర్ రాములుకు పలు సూచనలు చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులతో అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ ధాన్యం కొనుగోలువిషయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తో కలిసి హాజరైన జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ వానకాలం సమీపిస్తుందని రైతుల కల్లాల్లో ధాన్యంనిల్వలు ఎక్కడివి అక్కడవి అక్కడే ఉన్నాయని తనకు రైతుల నుండి ఎన్నో విజ్ఞాపణలు అందుతున్నాయని వీలైనంత త్వరగా ధాన్యాన్ని రైతుల వద్ద నుండి సివిల్ సప్లై అదికారులు కొనుగోలు పూర్తి చేయాలని, రైస్ మిల్లర్ల టక్షీట్లను పరిశీలించిన జడ్పీ చైర్మన్ తరుగు పేరు చెప్పి రైతులకు అన్యాయంచేస్తే సహించేదిలేదని అటువంటి రైస్ మిల్లులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సతీష్, వివిద రైస్ మిల్లర్ల యాజమానులు తుమ్మా మల్లారెడ్డి, ముడుతనపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనాన్ని పండుగలా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 11న కోటగుళ్ల ప్రాంగణంలో నిర్వహించే కవి సమ్మేళనాన్ని ఘనంగా పండుగలా నిర్వహించాలని అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జిల్లా మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11న సాయంత్రం నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. సమీక్ష సమావేశం అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఆయనకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేసి సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీఆర్ఓ వి శ్రీధర్, సీపీఓ సామ్యూల్, డీపీఓ ఆశాలత, మత్స్యశాఖ అధికారి అవినాష్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సీఈవో రఘువరన్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సునీత, ఎంపీడీవో అరుంధతి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డి హరిచంద్రరెడ్డి పంచాయతీ కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు



పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్



మంథని నియోజకవర్గ రిటైనింగ్ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం తాసిల్దార్ మాధవి స్థానిక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలు నవంబర్, డిసెంబర్,జనవరిలోజరిగే అవకాశం ఉన్నందున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మండల కేంద్రాలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిందని అన్నారు. ముఖ్యంగా స్థానిక పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఆమె వెంట జూనియర్ అసిస్టెంట్ రఘు, సిబ్బంది ఉన్నారు.

నర్సరీని ఎంపీడీవో సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల పరిధి కాళేశ్వరం గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరీని శుక్రవారం ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ సందర్శించారు. నర్సరీలో పెంచిన మొక్కల ఎదుగుదల బాగుందని వన సేవకురాలిని అభినందించారు. ఇంకనూ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై వివరించారు. మొక్కలను షిఫ్టింగ్ చేయాలని, ఉదయం సాయంత్రం మొక్కలకు నీటిని పట్టాలని పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ ఎపిఒ రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, వన సేవక్, తదితరులు ఉన్నారు.



పెండింగ్ బిల్లులు, వేతన బకాయిలు ఇవ్వాలి

తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం

నవతెలంగాణ - ములుగు

వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతన బకాయిలు వెంటనే అందజేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ.. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం లో పనిచేసే వంట కార్మికులకు 9నెలల నుండి వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, గౌరవ వేతనాలు ఇప్పటికీ అందలేదన్నారు.మళ్ళీ పాఠశాలలు ప్రారంభానికి సమయం దగ్గర పడుతుందని అన్నారు. ఇన్ని నెలల బకాయిలు ఉండగా వంటలు ఎలా చేయాలన్నారు. మెనూ చార్జీలు పెంచాలని అనేక పోరాటాలు జరిగినా చార్జీలు పెంచకుండా సరుకులు మొత్తం కాంట్రాక్టర్ ద్వారా పాఠశాలకు సప్లై చేయడానికి సిద్ధం అవుతున్నారని, అలా జరగాలి అనుకుంటే వంట కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18వరకు పెంచిన వేతనాలు బకాయిలను పెండింగ్ బిల్లులను కార్మికుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, నాయకులు శ్రీనివాస్, కమలక్క, లక్ష్మీసుగుణ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యుజే (ఐజేయూ) మహాసభ పోస్టర్‌ను ఎంపీపీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఈ నెల 11న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యుజే (ఐజేయూ) ద్వితీయ మహాసభ వాల్ పోస్టర్ ను మండల కేంద్రమైన తాడిచేర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపీపీ చింతలపల్లి మల్‌హల్‌రావు, ఐజేయూ జిల్లా కోశాధికారి చింతల కుమార్‌యాదవ్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదుతనపల్లి ప్రభాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సంధ ర్భంగా వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ద్వితీయ మహా సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నాయకులతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లా, కాటారం సబ్ డివిజన్ లోని జర్నలిస్ట్ మిత్రులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శెనిగల లక్ష్మణ్,ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్,కోశాధికారి ఉట్నూరి శ్రావణ్, చొప్పరి రాజు,రాగం కుమార్, ఐత వినయ్ పాల్గొన్నారు.

ఘనంగా మలహర్‌రావు 33 వర్ధంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల మాజీ ఎంపిపి, మావోయిస్టుల చేతిలో హతమార్చిన ప్రజా నాయకుడు బెల్లంకొండ మల్హర్ రావు 33వ వర్ధంతి వేడుకలు మండలంలోని కొయ్యూర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ హాజరై మల్హర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మెన్ ప్రకాష్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సిద్ది లింగమూర్తి, మండల కో ఆప్షన్ సభ్యులు అయుబ్ ఖాన్, సింగిల్ విండో డైరెక్టర్ లు మల్క రాజేశ్వర్ రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సమ్మయ్య నాయక్, రాజేశ్వర్ రావు, బోయిన రాజయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు విజయ నాగేశ్వర్ రావు, కత్తెర శాల, ప్రమీల రాజు నాయక్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి అక్కినవేని సుమన్, వివిధ గ్రామాల అధ్యక్షులు వేల్పుల శేఖర్, లచ్చయ్య, నార రమేష్, నాయకులు యాదగిరి రావు,తాజుద్దీన్, బద్రపు సమ్మయ్య, దామేర ముత్తయ్య, నార సమ్మయ్య బండ రాజు, అక్కినవెని శ్రీనివాస్, రౌతు బిమయ్య, జక్కుల రమేష్, నీలకంఠ శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటీరియర్ రిలీఫ్ ఫండ్ అమలు చేయాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ- ములుగు

ఉద్యోగుల పెండ్లి ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పే రివిజన్ కమిషన్ కాలం ఈ నెలతో ముగుస్తున్నందున వెంటనే పే రివిజన్ కమిషన్ నియమించి జూలై ఒకటో తేదీ నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇంటీరియర్ రిలీఫ్ ఫండ్ అమలు చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ డిమాండ్ చేశారు.శుక్రవారం సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్టీయు భవన్‌లో సంఘ పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా మొదటి వారం రోజులు ఒంటి పూట బడులను ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించాలని కోరారు. విద్యార్థులకు 100 శాతం పాఠ్య పుస్తకాలు అందించాలని కోరారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సీనియర్ న్యాయవాదులతో సంప్రదించి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కుబేర్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వెంకటాపురం మండలంలో సంఘ పటిష్టతకు కృషి చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు సుందరం మాస్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం కష్ణయ్య, జిల్లా బాధ్యులు బండారి జగదీష్, రమణయ్య రాంబాబు, శేషాచలం, గోవర్ధన్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాండ రామారావు, లాలయ్య, కవి వీరభద్రం, రాంబాబు, సల్లూరి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల పథకంలో గౌడ్స్‌ను చేర్చాలి

నవతెలంగాణ- ములుగు

గౌడ కులస్తులకు లక్ష పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేర్చలేదని నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం గౌడ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు, జిల్లా గౌడ జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల పథకంలో గౌడ కులస్తులను బీసీ వర్గానికి చెందిన గౌడ్లను ఎందుకు చేర్చలేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడులు 40 లక్షల మంది ఉన్నారని తాము తలుచుకుంటే ప్రభుత్వం పడిపోవడం ఖాయమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గౌడ్ల సత్తా నిరూపిస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి తీరుతామని అన్నారు. గౌడ కులస్తులను లక్ష రూపాయల పథకంలో చేర్చకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, శంకర్ గౌడ్, పులి ప్రకాష్ గౌడ్, బాలసాని ప్రతి గౌడు, కత్తి సాయి గౌడు, మొడెం శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో...

జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ- ములుగు





రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమ నాయకుడు కావడం, దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రవేశ పెట్టడం తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టమని జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన సంక్షేమ సంబురాల్లో జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌తో కలిసి జెడ్పీ చైర్మన్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు పారదర్శక పాలనను అందిస్తున్న మహానేత కేసిఆర్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పారదర్శకంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సౌకర్యాలపై గ్రామాల్లో చర్చ జరపాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలతో బాల్యవివాహాలు గణనీయంగా తగ్గిపోయాయని అన్నారు. కేసిఆర్ కిట్‌తోపాట మాతా, శిశు ఆసుపత్రులను మెరుగుపర్చడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య 30 నుంచి 80 శాతానికి పెరిగిందని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గురుకుల పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. విదేశాలలో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ కింద 20 లక్షలు అందిస్తున్నామని అన్నారు. మిషన్ కాకతీయ, నూతన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఫలితంగా నీలి విప్లవం వచ్చిందని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకం అందని ఇల్లు ఉండదని, పుట్టిన పిల్లల దగ్గర నుంచి ముసలి వాళ్ళ వరకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు.

మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ

రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఈ మేరకు ఆయన డ్రైవర్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా రూ.8,50,000తో లబ్ధి దారు ఎస్కే గౌస్‌కు జిల్లా మైనార్టీ శాఖ ద్వారా విడుదలైన సబ్సిడీ చతుర్ చక్ర వాహనాన్ని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ జిల్లా మైనార్టీ అధికారి జశ్రన్ కుమార్, శాఖ అధికారులతో కలిసి జెడ్పీ కార్యాలయ ఆవరణలో అందజేశారు.

మత్స్య కారులకు చేయూత

చేపలు పెంచే మత్స్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తుందని జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలోభాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన భవన్‌లో ఏర్పాటుచేసిన చేప వంటకాల పండుగను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తో కలిసి పరిశీలించారు. అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్ నిర్వాహకులతో జడ్పీ చైర్మన్ మాట్లాడారు. అనంతరం వారు చేప వంటకాలు చేసే విధానాన్ని పరిశీలించి స్వయంగా ఆయన కూడా వారి పనులలో భాగస్వామ్యం అయ్యాడు. చేప, రొయ్య పిల్లలను వంద శాతం రాయితీతో అందిస్తుందని, ఈ పథకంద్వారా లక్షల మంది మత్స్య కార్మికులు ఉపాధి పొందుతున్నాయని పేర్కొన్నారు. ఆయనవెంట ఐటీడీఏ ఏపీవో వసంత్ రావు, ఐటిడిఏ డీడీ పోచం, డీఆర్డీఓ నాగ పద్మజ, బీసీ వెల్ఫేర్ లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, డీడబ్ల్యూఓ ప్రేమలత, తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ములుగు, ఏటూరు నాగారం మండలాల అధ్యక్షులు బాదం ప్రవీణ్, గడదాసు సునీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజా పాషా, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రాం నాయక్, మత్స్య శాఖ శ్రీపతి, కోగిల మహేష్, ములుగు మండల నాయకులు బాదం ప్రవీణ్ ఉన్నారు.

ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వచనాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో కొంరెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం తాడువాయి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంటా సాయిరెడ్డి వివాహం జరిగింది. ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పీఎస్ఆర్ గార్డెన్స్‌లో బుర్ర వేణు కుమార్తె, కుమారుడు పంచ కట్టు, నూతన వస్త్ర అలంకరణ మహోత్సవం జరగగా చిన్నారులను ఆశీర్వదించారు. సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, తాడ్వాయి సహకార సంఘ అధ్యక్షులు పులి సంపత్, జిల్లా నాయకులు అరేమ్ లచ్చుపటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, చింత క్రాంతి, బద్దం లింగారెడ్డి, మండల నాయకులు గ్రామ అధ్యక్షులు, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, సదా శివుడు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రహ్లాద్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చంద్రు తండా గ్రామంలో గుగులోతు రవీందర్ నాయక్ కుమార్తె వివాహం శుక్రవారం జరిగింది. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ప్రహ్లాద్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మార్గమధ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కాసేపు ఆగి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని అన్నారు. ములుగు నియోజకవర్గం అభ్యర్థిగా ఉన్న డాక్టర్ ప్రహ్లాద్ పర్యటన మండలంలో ప్రాధాన్యత చోటు చేసుకుంది. డాక్టర్ ప్రహ్లాద్ మండలానికి వస్తున్నారన్న ప్రచారం వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అతనిని కలిసి మాట్లాడారు. పలువురు ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. మండలంలోని వళ్లెంకుంట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన కటకం రాజయ్య కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. అనంతరం శనిగరం సారయ్య కుమారులు దోవతి కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. సర్పంచ్ శనిగరం రమేష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ పాల్గొన్నారు.

ఉచిత వోల్వో డ్రైవింగ్ శిక్షణ

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి ఆధ్వర్యంలో సింగరేణి ప్రభావిత గ్రామాల యువతకు, సింగరేణి కార్మికుల పిల్లలకు, రిటైర్డ్ కార్మికుల పిల్లలకు వోల్వో డంపర్ ఆపరేటర్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులకు వయసు 18 నుండి 35ఏండ్లలోపు ఉండాలన్నారు. ఎస్సీ ,ఎస్టీ అభ్యర్థులకు వయస్సు సడలింపు ఉంటుందన్నారు. హెవీ గూడ్స్ వెహికల్స్ (హెచ్‌జివి) డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. ఎస్ఎస్సి విద్యార్హత కలిగి ఉండాలన్నారు. అన్ని అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈనెల 15 లోపు సింగరేణి ఎంవిటిసీ కార్యాలయంలో ధృవపత్రాలను సమర్పించాలని అన్నారు. ఏరియాలోని నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మందలించారని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన సుల్తాన్ నాగరాజు కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... సుల్తాన్ నాగరాజు(26) గత రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసయ్యాడు. అతని తల్లి భార్య మద్యం తాగొద్దని మందలించినందుకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పు రేకుల ఇనుప పైపుకు చున్నితో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య సుల్తాన్ కృప గ్రేస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు

నేడే ములుగులో జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ- ములుగు

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల అనుసారము నేడు (శనివారం) ఉదయం10.00 గంటలకు ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత శివ జ్యోతి జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ములుగు , జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి టి మాధవి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి రామ మోహన్ రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి జే సౌఖ్య, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు,పోలీస్ అధికారులు, కాక్షిదారులు పాల్గొననున్నారు.

పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే గండ్ర పారంభం

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని రామకృష్ణాపూర్ వి గ్రామం అచ్చ వీరేశంకు చెందిన శ్రీ భవాని ఇండియన్ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచులు నల్లబెల్లి రమా రవీందర్,నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి,చింతలపల్లి విజయ స్వామి రావు,అడగని లతా రామారావు,పొలాల సరోత్తమ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సంఘీ రవి, ఆది సునీత రఘు, బిక్కినేని అనిత సంపత్ రావు, గంధం వజ్ర సారయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కోటి,టిఆర్ఎస్ మండల నాయకులు కొండ్ర ఓదెలు, అఫ్జల్, నానవేని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

2027 నాటికి కుష్టు వ్యాధిని నిర్మూలించాలి

లెప్రసి కుటుంబ నియంత్రణ గిరిజన సంక్షేమం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్

నవతెలంగాణ- ములుగు



2027 నాటికి కుష్టు వ్యాధిని నిర్మూలించాలని,కుష్టు వ్యాధిని సమాజం నుంచి పారదోలాలని లెప్రసి, కుటుంబ నియంత్రణ, గిరిజన సంక్షేమం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ లెప్రసీ, కుటుంబ నియంత్రణ, గిరిజన సంక్షేమము డాక్టర్ బి రవీంద్ర నాయక్ జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్ల తో వైద్యాధికారులతో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్, ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సిబ్బందితో జిల్లాలో అమలుపరుస్తున్న వివిధ రకాలైన ఆరోగ్య కార్యక్రమాలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కుష్టు వ్యాధిని గుర్తించడం వలన రాబోవు నష్టాన్ని నివారించవచ్చునని తెలిపారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని క్లిష్టతరమైన, రవాణా సౌకర్యం లేని గ్రామాలకు అత్యవసర మందుల నిల్వలు సమకూర్చుకోవాలని అన్నారు. జిల్లాలో ఎపెడమిక్ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వైద్య సిబ్బందితో వైద్య శిబిరాలను అత్యవసర పరిస్థితులలో నిర్వహించాలన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులతో శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్త్రీలకు డిపిఎల్ ఆపరేషన్లు పురుషులకు ఎన్ఎస్వి ఆపరేషన్లు ఆపరేషన్ థియేటర్ ఉన్న ఫెసిలిటీలలో నిర్వహిస్తారని అన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించు కోవాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలుపరుస్తున్న ప్రతి ఆరోగ్య కార్యక్రమ లక్ష్యాలకు చేరుకునే విధంగా పని చేయడం అందరి బాధ్యత అన్నారు. వైద్యాధికారులను, వైద్య సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ ఏటూరు నాగారం డాక్టర్ క్రాంతి కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి రవీందర్, డాక్టర్ బి పవన్, డిపిఎమ్ఓ సాంబయ్య ,సంజీవరావు, జయరాజ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ కమిటీ సమావేశం

భక్తుల సౌకర్యార్థం పలు తీర్మానాలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాలేశ్వరం ముక్తేశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం శుక్రవారం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పలు తీర్మానాలు చేశారు. ఇందులో భాగంగా దేవస్థానంలో జరుగు నిత్యాన్నదానం 50 నుండి 100 మందికి పెంచుట, దేవస్థానంలో నిర్వహించి దీప దీప నైవేద్యాలు, ముఖ్య పండుగలా పూజా సామాగ్రి ల దిట్టం ఆమోదించుట, దేవస్థానానికి వచ్చే భక్తులకు ప్రతిరోజు ఉచిత ప్రసాద పంపిణీ, వెయ్యి రూపాయల అభిషేకం టికెట్ పై పై అభిషేకము జరిపించుకున్న భక్తులకు రెండు లడ్డులు ప్రసాదంగా ఇచ్చుట, శ్రీ పార్వతి దేవి సరస్వతి దేవి అమ్మవారికి ప్రతినిత్యం భోగము నివేదన చేయుటకు తీర్మానించారు. దేవస్థానంలో గర్భాలయ అభిషేకం చేయు భక్తులు సాంప్రదాయ దుస్తులతో మగవారు పంచ లుంగీ కండువా, ఆడవారు చీర పంజాబీ డ్రెస్ చుడీదార్ ధరించాలని, దేవస్థానంలో శిథిలావస్థలో ఉన్న పాత భవనాలు తొలగించేందుకు ఏకగ్రీవంగా తీర్మా నించారు. భక్తుల సౌకర్యార్థం వారి సెల్ ఫోన్ లను భద్రపర్చేందుకు టెండర్ వేయగా జిట్టబోయిన సాయికుమార్ సంవత్సర కాలానికి రూ.2,01,000తో టెండర్ దక్కించుకున్నట్లు తెలిపారు. త్వరలో వాహనాల పార్కింగ్ కోసం టెండర్ లు పిలుస్తామని ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎస్ మహేష్, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్ణ త్వరగా కోలుకొని పార్టీలో చురుగ్గా పాల్గొనాలి

జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



బీఆర్ఎస్ పార్టీ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణ చందర్ త్వరగా కోలుకొని పార్టీలో చురుగ్గా పాల్గొనాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్ అన్నారు. మండలంలోని చల్వాయి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాం పూర్ణ చందర్ కిడ్నీ సంబంధిత ఆపరేషన్‌తో ఇంటి వద్ద కోలుకుంటున్నారు. శుక్రవారం పోరిక గోవింద నాయక్ నామ్ పూర్ణచంద్రన్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోవింద నాయక్ మాట్లాడుతూ పూర్ణచందర్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడి మళ్ళీ పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద నాయక తో పాటుగా మోడల్ స్కూల్ చైర్మన్ రేండ్ల సంతోష్ రైతు కోఆర్డినేటర్ బొల్లం ప్రసాద్ బి ఆర్ ఎస్ పార్టీ చల్వాయి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బైకాని ఓ దేలు బిఆర్ఎస్ మండల కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొంపల్లి కష్టారెడ్డి సామ సుందర్ రావు మండల బీసీ సెల్ కార్యదర్శి సత్తు భద్రయ్య వార్డు సభ్యులు సామరాంరెడ్డి మహిళా విభాగం నాయకులు పూసాల మంజుల కనుకుంట్ల జ్యోతి రైతు కమిటీ అధ్యక్షులు మీసా రవి సీనియర్ నాయకులు గుండె శ్యాం సుర్గ సంపత్ బుడిగ రఘువీర్ మీసా రాజకుమార్ దర్శనల సంజీవ కురుసపెల్లి విజయ్ దాసరి జాన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అంగన్వాడీ బడిబాట

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సూరారం గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రెండు సంవత్సరాలు దాటిన పిల్లలని అంగ న్వాడి సెంటర్‌కు పంపించాలని అన్నారు. బాలింతలు తప్పని సరిగా అంగన్వాడి సెంటర్‌కు వచ్చి ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. మేరీ లైఫ్‌లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అంజలి అంగన్వాడీ టీచర్లు శోభ, సంతోషి, చంద్రకళ, అంజలి తోపాటు ఆయాలు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని దుంపలగూడెం వన్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పలువురు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్ సిహెచ్ దీప వెల్లడించారు. ఈ సందర్భంగా దీప మాట్లాడుతూ తల్లులకు పరిశుభ్రత గురించి, పిల్లలకు వయస్సు బరువును బట్టి అనుబంధ ఆహారం ఎలా తయారు చేసుకోవాలనే విషయంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. బాలామృతం పై పిల్లల తల్లులకు వివరించడం జరిగిందన్నారు. తల్లులు బి స్వప్న, దీపిక, శిరీష, రాజి, ఎం లక్ష్మి, సరిత ఆశా కార్యకర్త రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




కాకతీయుల స్ఫూర్తితో చెరువులు బాగుచేసిన కేసీఆర్

సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

నాడు కాకతీయులు కట్టించిన చెరువులు చిన్నాభిన్నమై అంతరించిపోతున్న తరుణంలో మరో కాకతీయుడిగా కేసీఆర్ చెరువుల పునరుద్ధరణ చేశాడని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎర్ర చెరువు ప్రాంగణంలో గురువారం రాత్రి మన ఊరు చెరువుల పండుగ వైభవంగా జరిగింది. బతుకమ్మలతో మహిళలు, యువత,చిన్నారులు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. చెరువు కట్ట వద్ద మైసమ్మ కు మొక్కులు చెల్లించారు. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మను తయారు చేసిన జాడి శ్రీశైలం-అర్చన దంపతులకు ప్రథమ బహుమతిగా రూ.5వేలు, బతుకమ్మ పాటల విభాగంలో నల్ల పోచమ్మ మహిళా గ్రూప్ సభ్యులకు రూ.5వేలు బహుమతిగా సర్పంచ్ శ్రీపతిబాపు సౌజన్యంతో అందజేశారు. బతుకమ్మ ద్వితీయ బహుమతి జాగరి బాలక్క కైవసం చేసుకుంది. ఎంపీపీ బి రాణిబాయి, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈఓ రఘువరన్, ఎంపీడీఓ దేవేంద్ర నాథ్, తహసీల్దార్ మాధవి, ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్ , వెలుగుఐకెపి ఏపీఎం రవి, అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు,మహిళా ఉద్యోగులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర రైతుల దీక్ష విరమణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మేడిగడ్డ ప్రాజెక్టుముంపు ప్రాంతాల 12 గ్రామాల రైతులు తమకు పూర్తి నష్టపరియాలుం చెల్లించాలని కోరుతూ చేపట్టిన దీక్షను శుక్రవారం విరమించారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా చిరవంచ తాలూకా కేంద్రంలో 128హెక్టార్లకు కేవలం రూ.11 కోట్లు మంజూరు చేసి, మిగతా 27 కోట్లుమంజూరు చేయకపోవడంతో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రికలిసి మొర పెట్టుకున్నారు. చివరకు మిగతా డబ్బులు మంజూరు చేశారు. దీంతో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి శోభతయార్ నిరాహారదీక్ష చేస్తున్న రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షవిరమింపజేశారు.

పంజాబ్ ఎన్‌సీసీ క్యాంపుకు పింగిలి కళాశాల క్యాడెట్లు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పంజాబ్‌లోని మాలేరుకోట్లలో జూన్ 10 నుండి జరగబోయే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఎన్‌సీసీ క్యాంపుకు వడ్డేపెల్లి లోని పింగిలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి ఇద్దరు మహిళా ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి తెలిపారు. పంజాబ్ లో శనివారం నుండి జరుగుతున్న ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్యాంపుకు కె.అవంతిపటేల్, బం కీర్తిమా కళాశాల నుండి ఎన్నికై క్యాంపుకు బయలుదేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంజాబ్ క్యాంపునకు ఎన్నికైన ఎన్సిసి క్యాడర్ క్యాడెట్లను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకష్టారెడ్డి, ఏసీ పార్వతి, ఎన్‌సీసీ ఇంచార్జ్ డాక్టర్ కల్పన, డాక్టర్ రేణుక, శిరీష అభినందించారు.

తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం సమీపంలో బీఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని శుక్రవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు. ఆవిష్కరణలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, ఎంపీపీ బాదవత్ విజేందర్, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ ,మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి, సర్పంచ్ మల్లయ్య, మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ,మాజీ జెడ్పిటిసిలు రామ్ రెడ్డి, బుర్రి తిరుపతి, ఎంపీటీసీలు ,సర్పంచులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం : మంత్రి సత్యవతిరాథోడ్





నవతెలంగాణ-నర్సంపేట

సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనసంక్షేమానికి స్వర్ణయు గంగా సాగుతుందని రాష్ట్రగిరిజన,స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. తెలంగాణదశాబ్ది ఉత్సవాలలో శుక్రవారం పట్టణంలోని రెడ్డిఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సంక్షేమ పథకాల పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సత్యవతి మాట్లాడారు. నాడు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది ఎన్‌టీఆర్ అయితే అంతకుమించి ప్రతిఇంటింటా పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తుంది సీఎంకేసీఆర్ మాత్రమేనన్నారు. 10 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజన సంక్షేమానికి కేవలం రూ.6వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలంగాణలో సీఎం కేసీఆర్ రూ.53 వేల కోట్లను ఖర్చు పెట్టి అధిక ప్రాధాన్యతనిచ్చాడన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా 3వేల పైచిలుకు తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజన బిడ్డలకు స్వయం అధికారాన్ని అప్పగించి ఆత్మగౌరవాన్ని ఇచ్చాడన్నారు. ఆసరా పింఛన్‌లు, దళిత బంధు, రైతు బంధు, కళ్యాణలక్ష్మి పథకాలు దేశంలో ఎక్కడకన్పించవన్నారు. సామాన్యుడు సగౌరవంగా తలెత్తుకొనేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని స్పష్టంచేశారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంక్షేమ రంగానికి కేటాయిపులు చూస్తే సిగ్గుపడాలన్నారు. గిరిజన సంక్షేమానికి మొత్తం పథకాల పేరిట ఒక్కో వ్యక్తికి ఇస్తుంది కేవలం రూ.100కు మించి ఖర్చుచేయడం లేయకపోవడం విచారకరమన్నారు. అదే తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌లో రూ.12వేల 50లక్షలు కేటాయించి పేద, రైతుల పక్షపాతిగా నిలిచిందన్నారు. వ్యవసాయం దండుగ అన్న రోజుల నుంచి సంక్షేమ పథకాలు, ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయం పండుగలా చేసుకొనే స్థాయికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఉత్తాటించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అడిగిన వెంటనే ప్రత్యేకంగా నియోజవర్గంలో ఇటీవల రూ.2 కోట్ల నిధులతో బంజార భవన్ మంజూరు చేశామని, అశోక్ నగర్‌లో గిరిజన సైనిక్ స్కూల్, ఎస్టీ గురుకులం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతిని కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దశాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు.నిండుమనస్సుతో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని దీవించి బలాన్ని ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం..అభివృద్ధి జోడెడ్లుగా సాగుతున్న పాలన : పెద్ది

సీఎం కేసీఆర్ నేతృత్వంలో గడిచిన తొమ్మిదేండ్లగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లగా పాలన సాగుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ పేద, సామాన్యుడి కష్టాలు కళ్లారాచూసి సీఎం దళిత, గిరిజన, బలహీన వర్గాలు, రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి అనేక పథకాలను అమలు చేస్తున్నాడని తెలిపారు. నాడు ఓగిరిజన కుటుంబం సర్వంకోల్పోయి నిరాశ్రయులైంది కళ్లారచూసి చలించిపోయాడ న్నారు. సాధించుకొనే తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణలక్ష్మీ వంటి పథకాలతో ఆదుకుంటూ ఆడబిడ్డ కన్న తల్లిదండ్రులకు అండగా ఉంటామని చెప్పారని గుర్తుచేశారన్నారు. సంక్షేమాభివృద్ధిలో పాలుపంచుకొన్న ప్రజలకు ఈ ఉత్సవాలలో నిండు మనుస్సుతో ఆశీర్వదించడం మరింత బలాన్ని ఇస్తుందని మిగిలిపోయిన పనులన్నీ మరికొద్ది రోజుల్లోనే పూర్తిచేసి నిరూపిస్తామని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ,బీసీలు, రైతులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. త్వరలో 10 వేల యూనిట్‌ల గొర్రెలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఆర్డీవో సీ.శ్రీనివాసులు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సంక్షేమ ఆలోచనగా గ్రామాల అభివృద్ధి బాటలు సీఎం కేసీఆర్ వేస్తున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మండలంలో ఖాదర్ పేట, గొల్లపల్లి మీదుగా కొర్రగుంట తండా వరకు రూ.1.80 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డుకు ఎస్టి,ఎస్‌డిఎఫ్, నిధుల మంజూరు పనులను శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూ నేనున్నానంటూ నియోజకవర్గం అభివద్ధి అంటే ఏందో చేసి చూపిస్తున్న సుదర్శన్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాదావత్ విజయేందర్, మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీఎంపిపీ జక్కా అశోక్, సర్పంచ్ లు కుండే మల్లయ్య, కుమార్ స్వామి, లాలు, ఎంపిటిసిలు, మాజీ జెడ్పీటీసీలు జనుతుల రాంరెడ్డి, బుర్రి తిరుపతి, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

భారత్ బచావో సదస్సులో మాజీ ఐఏఎస్ జేబి రాజు



నవతెలంగాణ-హనుమకొండ

కేంద్రంలోని బిజెపి మతోన్మాద ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్నది అందరూ ఏకమై భారతదేశాన్ని రక్షించుకుందామని మాజీ ఐఏఎస్ జేబి రాజు పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ మతోన్మాద ఫాసిస్టుపాలనకు వ్యతిరేకంగా భారత్ బచావో హనుమకొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల శాఖల ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్ లో జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి భారత్ బచావో బాధ్యులు సిద్ధోజు రామబ్రహ్మం అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా మాజీ ఐఏఎస్ జేబీ రాజు మాట్లాడారు.

ఈనాడు దేశంలో ప్రమాదకరమైన మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడానికి తెరచాటు ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. దీనివలనదేశంలోని మైనారిటీలు, దళితులు, బహుజనులు తమకు లభించిన రాజ్యాంగపరమైన హక్కులను కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. దేశంలో ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసి వారిని నిర్దాక్షిణ్యంగా అణిచివే యడానికి పూనుకుంటుందని, దేశంలో ప్రజాస్వామిక విలువలు లేకుండా ఫాసిస్టు నియంతత్వాన్ని నెలకొల్పే ప్రయత్నాలను ప్రజాస్వామ్యవాదులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రెండవ సెషన్‌లో భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంగల్‌రెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా విధాన పరిరక్షణ వేదిక జాతీయ నాయకుడు రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉందని మనువాదమతోన్మాద ఫాసిజం పేట్రేగిపోయి హిందూ, ముస్లీం, క్రిస్టియన్, బౌద్ధం ఇతర మతాల పౌర సమాజంపై, దళితులు, గిరిజనులు అంబేద్కర్ వాదులు, మహిళలు, కమ్యూనిస్టులపై దౌర్జన్యాలుచేస్తూ మరణ హోమం సృష్టిస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు, దళితులకు చదువును నిరాకరిస్తూ 300 ఏళ్ల క్రితం నాటి చాతుర్వర్ణ వ్యవస్థను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విద్యను కూడా కాషాయరంగు పులిమి ప్రజాస్వామ్య అంశాలు, పాఠ్యాంశాలను తొలగిస్తున్నారని ఆరోపించారు. దేశంలో ముస్లింలను దోషులుగా చూపుతూ హిందూ, ముస్లింలకు కొట్లాటపెట్టే ప్రయత్నాలు చేస్తూ మళ్లీ అధికారంలోకి రావడానికి కుటిలప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గాదె ఇన్నయ్య మాట్లాడుతూ హిందుత్వ మతోన్మాదాన్ని ఓడించడానికి అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో జాతీయ కౌన్సిల్ సభ్యుడు జయసింగ్ రాథోడ్,మెట్టు రవీందర్ నల్లల రాజయ్య, గంటా రామిరెడ్డి, కాత్యాయిని, గోపుసమ్మయ్య, సురేందర్, బొక్క దయాసాగర్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి చేరికలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వడివిజన్ గుండ్ల సింగారం నాయక్ నగర్ నుండి బీజేపీకి చెందిన పార్టీ నుండి సుమారు 100 మంది బిఆర్ఎస్ వరంగల్ జిల్లాఅధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కండువా కప్పిన వారిలో గుగులోతు రమేష్, లావుడ్యా వెంకన్న లావుడ్యా సూర్య, గుగులోతు తిరుపతి,, వీరన్న, భిక్షపతి, రాజేష్, సంతోష్, కుమార్, దేవిలాల్, అనిల్, భూక్య రాధ, మంగి, నీల, సరోజన, అరుణ, శాంతి తదితరులకు ఎమ్మెల్యే కండువాకప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాణోత్ కల్పన సింగులాల్, మార్కెట్ డైరెక్టర్ గణిపాక విజయ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌తో స్థానిక ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ-కాజీపేట

మండలంలోని మడికొండ డంపింగ్ యార్డ్ నుండి వెలువడే పొగ, విష వాయువులతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు, అనారోగ్యాలబారిన పడుతున్నప్పటికీ సమస్య పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. మాజీ కార్పొరేటర్ తోట్ల రాజుయాదవ్ ఆధ్వర్యంలో మడికొండ డంపింగ్ యార్డ్‌ను నమిండ్ల శ్రీనివాస్ సందర్శించి అక్కడ పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌లో రోజుకు 400 టన్నుల వ్యర్థాల చెత్తను సేకరిస్తుండగా, వ్యర్థాలను ఆధునికతన పద్ధతిలో రూ.50 కోట్లవ్యయంతో శుద్ధిచేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం కనీసం రోజుకు 10టన్నుల వ్యర్థాలను, క్రమపద్ధతిలో శుద్ధి చేయడం లేదన్నారు. చెత్తను దగ్ధం చేస్తుండడంతో వాటి నుండి వస్తున్న దుర్వాసన, పొగకు చుట్టూ ప్రక్కల ప్రజలకు అనేక రోగాలకు గురవుతున్నారన్నారు. వ్యర్థాల నుండి వచ్చే కలుషితమైన నీరు వరంగల్ నగర ప్రజలు అనునిత్యం తాగేవడ్డెపల్లి చెరువులో కలుస్తుండడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజలను రక్షిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వస్కుల శంకర్, బైరి లింగమూర్తి, కుర్ల మోహన్, నీలం వేణు యాదవ్, దువ్వ విజయ్, వస్కుల నాగరాజు, కుక్కలా సమ్మయ్య, రాజు, గడుసు రాజు, రఘు, శ్రీకాంత్, అరె రమేష్, సంపత్ రెడ్డి, సంతోష్, రాజు, స్వామి, తిరుపతి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు మొండిచేయి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తున్నారని, దానిలో చేనేత, గీత, మత్స్య కార్మికులకు మొండి చేయి చూపారని ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ రుణాల పంపిణీలో కేవలం 15కులాలకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన చేనేతరంగం వైపు ప్రభుత్వం దృష్టి సారించి చేనేత కార్మికులకు బీసీ కార్పొరేషన్‌లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గీత, మత్స్య కార్మికులకు ఎందుకు ప్రాధాన్యతనివ్వటం లేదన్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలలో 15 రకాల కులవృత్తులకు ప్రాధాన్యత ఇచ్చిన మాదిరిగానే, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, మత్స్య కార్మికులకు ప్రాధాన్యతనిచ్చి అందరికీ లక్ష రూపాయల బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈనెల 14న నిరుద్యోగులకు జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 14న వరంగల్, ములుగు రోడ్డు ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ నందు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించబడును అని జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. అమెజాన్ కంపెనీలో 50 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడును అని అన్నారు. అభ్యర్థుల వయస్సు 18ఏళ్ల పైన గల నిరుద్యోగ యువతీ,యువకులు అర్హులు అని తెలిపారు. క్వాలిఫికేషన్ ఎస్ఎస్‌సి పైన ఉండాలని, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు ,టూ వీలర్ కలిగి ఉండాలన్నారు. వేతనం రూ.15వేల నుంచి రూ.18 వేల వరకు ఉంటుంది.

హనుమకొండ, వరంగల్‌లో పనిచేయాల్సి ఉంటుందని అర్హత ఆసక్తి గల యువతీ యువకులు, విద్యార్థుల సర్టిఫికెట్స్‌జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పనా అధికారి కార్యాలయం, ప్రభుత్వ ఐటి క్యాంపస్ ములుగు రోడ్డు, వరంగల్ నందు ఉదయం 11 గంటలకు ఈ నెల 14న జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు.

మరిన్ని వివరాలకు 98488 95937 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖఅధికారికి మెమోరండం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ మాస్ సావిత్రి మాట్లాడుతూ 2009లో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టంప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఫీజులో 25 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకి 50శాతం ఫీజు మాఫీ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎలాంటి అనుమతి లేకుండా అడ్మిషన్ తీసుకొని పాఠశాలలు నడిపిస్తున్నటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని సీజ్‌చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్ స్టాల్స్‌ను నియంత్రించి చర్యలు తీసుకోవాన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి కనీస అవసరాలు అయినా మరుగుదొడ్లు మంచినీరు బెంచీలు కరెంటు తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నాన్ టీచింగ్, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుంటే అఖిలభారతప్రజాతంత్ర విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ హనుమకొండ జిల్లా నాయకులు గస్ రాంమోహన్, పిట్టల సాయికుమార్, రవికిరణ్, మోహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణానికి జాంబపురాణం పోరాటం

తెలుగు విశ్వవిద్యాలయ వీసీ కిషన్‌రావు



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలుగు నేలపై ఈనాటికి వ్యక్తిగత విలువల కోసం సమసమాజ నిర్మాణం కోసం జాంబపురాణం పోరాడుతూనే ఉందని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ తంగెడ కిషన్‌రావు అన్నారు. వరంగల్ నగరానికి చెందిన డాక్టర్ నోములరాజు రాసిన జాంబపురాణం పుస్తకాన్ని శుక్రవారం హైదరాబాదులో తెలుగు విశ్వ విద్యాలయ విసి కిషన్‌రావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ ఉన్నతి కోసం భవిష్యత్తులో కూడా నోముల రాజు తన రచనలు కొనసాగించాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి విశిష్ట హాజరైన తెలుగు విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య బట్టు రమేష్ మాట్లాడుతూ జాంబవంతునికి దేవ, దానవ, యాక్ష, కిన్నెర, కింపురుష, నాగ, గరుడ, మొదలైన జీవరాశుల పుట్టుకకుగల సంబంధాలు విలువలు తెలిపే విలువైన పుస్తకం జాంబపురాణం అని అన్నారు. సమస్తమానవులకి దేవుడికి గల సంబంధాన్ని ఇందులో వివరించిన రచయిత రాజు అభినందనీయుడని అన్నారు.

కార్యక్రమంలో ఆచార్య కోట్ల హనుమంతరావు, ఆచార్య నిరీక్షణ బాబు, ఆచార్య మురళీకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శివరామ క్షేత్రంలో ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని నాగారంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతుల సహకారాలతో, దుగ్యాల పాపరావు ఆర్థిక సహాయంతో నూతనంగా నిర్మించిన శివరామ క్షేత్రాన్ని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, నర్సంపేట ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు, వరంగల్‌జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతన బీటీ రోడ్డు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన బిటి, సిసి రోడ్ల పంచాయితీ రాజ్ బీటీ రోడ్డు నాగారం నుండి పాత తండా వరకు ఒక కోటి 20 లక్షలు, నాగారం నుండి భవానిగడ్డ తండా వరకు బిటి రోడ్డు 78 లక్షలు, ట్రైబల్ వెల్ఫేర్ రోడ్డు నుండి నక్కలగుట్ట తండా వరకు బిటి రోడ్డు రెండు కోట్ల 14 లక్షలు, ఫ్లడ్ డ్యామేజి సిసి రోడ్ల నిర్మాణ కొరకు ఒక కోటి10 లక్షలు, ఉపాధి హామీ ద్వారా సిసి రోడ్లకు 10 లక్షలు. అన్ని పనులకూ శంకుస్థాపన పూర్తి చేశారు.



ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్ నాయక్, జెడ్పిటిసి సరోజన హరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, సొసైటీ చైర్మెన్ మారం రాము, ఎంపిటిసి రాయపురం లక్ష్మి, సర్పంచ్ జల్లే సుదర్శన్, ఉప సర్పంచ్ అటికె సుభద్ర బీరస్వామి, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కూరపాటి వేణుగోపాల్, గౌడ్ సంఘం జిల్లా కన్వీనర్ సమ్మెట విజేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పొనకంటి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు కేతిరెడ్డి సంపత్ రెడ్డి, కర్కాల తిరుపతి రెడ్డి, సమ్మెట సత్యనారాయణ, కూరపాటి నగేష్, జంగిలి రాములు, క్లస్టర్ భాద్యులు, పార్టీ ప్రముఖులు, ఆలయ కమిటీ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించాలి

ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు హకీమ్‌నవీద్



నవతెలంగాణ-కాశిబుగ్గ

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బి) రాష్ట్ర అధ్యక్షుడు హకీమ్ నవీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్బి గ్రేటర్ వరంగల్ ముఖ్య కార్యకర్తల సమావేశం అభిషేక్ అధ్యక్షతన తూర్పులో నిర్వహించగా హకీమ్ నవీద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిలో ముఖ్యమైనవి టాయిలెట్స్ నిర్మాణం, తరగతి గదుల నిర్మాణం, ఉపాధ్యాయుల నియామకం తదితర ప్రధానసమస్యలను ప్రభుత్వం గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు హద్దు అదుపు లేకుండా విచ్చలవిడిగా విద్యార్థుల నుండిఫీజులు, బుక్స్, యూనిఫామ్ రూపంలోలక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చేపట్టాలని నవీద్‌డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌బీ జిల్లా, మండల నాయకులు శ్రీనివాస్, సుహాన్, శభాజ్, గణేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువలో ఉంటా : దాస్యం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ప్రాంతంలో బీఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో మరింత చేరువలో ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట ప్రాంత బిఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమన్ని శుక్రవారం నిర్వహించగా ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజీపేట ప్రాంత డివిజన్ల కార్యకర్తలకు, ప్రజలకు సులభతరం కొరకు కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డివిజన్ల కార్పొరేటర్లు,డివిజన్‌అధ్యక్షులు కార్యాలయంలోఅందు బాటులో ఉంటారన్నారు. ఐదు డివిజన్ పార్టీ, కార్యవర్గ, మీడియా సమావేశాలకు కేంద్ర బిందువుగా కార్యాలయం ఉంటుందన్నారు.

ద్విచక్ర వాహన దొంగలు అరెస్టు



నవతెలంగాణ-వరంగల్

ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న మైనర్‌తో సహ ముగ్గురు దొంగలను సీసీఎస్, సుబేదారి పోలీసులు సంయుక్తంగా కలిపి అరెస్టు చేసారు. వీరినుండి రూ.2.75 లక్షల విలువైన మూడు ద్విచక్ర వాహనాలు, రెండుసెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి క్రైమ్స్ ఏసిపి డేవిడ్ రాజు వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన మైనర్ బాలుడితోపాటు మరో ఇద్దరు నిందితులు విసునూటి రవీందర్ అలియాస్ బబ్లూ (21), అలుగు నరసింహరావు (20)లు దీనదయాల్‌నగర్ చెందిన వారు కావడంతో వీరి మధ్య స్నేహం కుదరటంతో ఈ ముగ్గురు నిందితులు మద్యం సేవిస్తూ జల్సాలు చేశారు. వీరిలో బాలనేరస్థుడు గతంలో పద్మాక్షీ దేవాలయంలో హుండీ పగులగొట్టి డబ్బు చోరీ చేయగామిగితా ఇద్దరు నిందితులు కుడా గతంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడి పోలీసులకు చిక్కారు.పోలీసులు అరెస్టు ఈ ముగ్గురు నిందితులు గత నెల హనుమకొండ, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇంటి ముందు పార్కు చేసి రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేయగా మే20న గోవిందరావుపేట మండలం మచ్చాపూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెంది న వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీచేసారు.

ఈ ద్విచక్రవాహ న చోరీలకు సంబంధించి కేసులన మోదుకావడంతో వరంగల్ సీపీ ఏవి.రంగనాథ్ ఆదేశాల మేరకు క్రైమ్స్ డీసీపీ మురళీధర్ ఆధ్వర్యంలో క్రైంవిభాగానికి చెందిన పోలీసులు దర్యాప్తుచే పట్టా రు. శుక్రవారం ఉదయం నిందితులు చోరి చేసిన వాహనంపై ముగ్గురు నిందితులు హంటర్ రోడ్డోని రాజ్ హెూటల్ పరిసరాల్లో సంచరిస్తున్న ట్లుగా పోలీసులకు వక్కాసమాచారం రావడంతో పోలీసులు నిర్వహించినవాహన తనీఖీల్లో ఈ మగ్గురు నింది తులను పట్టుకోవడం ప్రతిభ కనబరి చిన క్రైమ్స్ డిసిపి మురళీధర్, క్రైమ్స్ ఏసిపి డేవిడ్ రాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్, సుబేదారి ఇన్‌స్పెక్టర్ షుకూర్, సీసీఎస్, సుబేదారి ఎస్ఐలు యాదగిరి, రమేష్, ఏఎస్ఐ గోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జంపయ్య, కానిస్టే బుళ్ళు చంద్రశేఖర్, సదానందం, వినోద్, నజీరు ద్దీన్, శ్రీకాంత్లతో సుబేదారి పోలీసు సిబ్బం దిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

మైనార్టీ లబ్దిదారుడుకి కారు అందజేత

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలోని ముస్లీం మైనార్టీ కి చెందిన అఫ్జల్ ఖాన్ అనే యువకుడుకి ముస్లిం మైనారిటీ సంక్షేమ శాఖలో మంజూరైన కారును ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియా చేతుల మీ దుగా ఇల్లందు పట్టణం లో జరిగిన సంక్షేమ శాఖ సంబరాలలో భాగ ంగా శుక్రవారం లబ్ది దారుడుకి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే హరిప్రియా మాట్లా డుతూ తెలంగాణ ప్రభుత్వం సిఎం కేసీఆర్ అధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలకు ప్రత్యే కమైన సంక్షేమ పథకాలు అందిస్తూ వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తు న్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని వివాహ వేడుకలకు, పరామర్శలకు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ హాజరైనారు. మండల కేంద్రంలో ధరావత్ సక్రు కుమా రుడు సాగర్ వివాహంకు, జగ్గు తండాలోని షేక్ నన్నే సాహెబ్ - ఆశ కుమారుడు షేక్ సైదులు - రజియాల వివాహమునకు, ఉప్పలపాడు గ్రామంలో బాలునా యక్-అమ్మి ల కుమారుడు నరేష్- సం గీత ల వివాహము నకు హాజరై నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్ప లపాడు గ్రామంలో ఇటీవల కాలికి గాయమై చికిత్స పొందుతున్న నల్లల కిషన్ ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బీఆ ర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, నాయకులు తమ్మిశెట్టి వెంక టపతి, హరిరాం, శంకర్, అంగోత్ వెంకన్న, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

అమనగల్ సర్పంచ్ పూజారి మంగమ్మ

నవతెలంగాణ-మహబూబాబాద్



గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాల ని ఏమైనా సమస్యలు ఉంటే తన దృ ష్టికి తీసుకురావాలని ఆమనగల్ గ్రా మ సర్పంచ్ పూజారి మంగమ్మ అ న్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కళ్లెం వెంకట్ రెడ్డి, గుగులోత్. సత్య శంకర్‌ల ఆధ్వర్యంలో అమనగల్ గ్రామపంచాయతీ పరిధిలోని యాదవ కాలనీలో బడిబాట కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్ పూజారి మంగమ్మ, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత స్కూల్‌యూనిఫామ్,అందజేస్తుందని వీటితోపాటు నిష్ణాతులైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులచే చక్కటి విద్యా బోధన జరుగుతుందని అన్నా రు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థినీ, విద్యా ర్థులను చేర్పించాలని ప్రైవేటు పాఠ శాలల్లో విద్యాబోధన వ్యయ ప్రయాసలతో కూడుకొని ఉందని, ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే విద్యార్థులకే, పై చదువులలో మంచి అవకాశాలు లభిస్తాయని అందు కోసమే ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే మేలని వారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులు తండ సదానందం, కారుపోతుల యుగంధర్, ఏంశీని వాస్, రామా చారి,ఎండి ఉస్మాన్, హైమా, అరుణ పాల్గొన్నారు.

తీయని మాటలకు మోసపోవద్దు

ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవతెలంగాణ-మహబూబాబాద్

తియ్యని మాటలతో మీకు ఎవరైనా ఫోన్. చేసి మాట్లాడుతున్నారా అయితే జాగ్రత్త...! మోసపోతారు తస్మాత్ జాగ్రత్త అని ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఒక ప్రకటన తెలిపారు. టెలిగ్రామ్ వేదికగా చేసుకొని తియ్యని మాయమాటలతో పరిచయం పెంచుకొని స్నేహం చేసుకుందామని చాటింగ్ చేస్తూ మీ యొక్క వివరాలు అన్ని తెలుసుకొని, నేను ఒక ఇన్వెస్టర్ ని మీరు కూడా ఇన్వెస్టర్ గా ఇన్వెస్ట్ చేయవచ్చు అని రకరకాల మాయమాటలు చెప్పి ఇన్వెస్ట్మెంట్ చేసేలాగా చేసి మొదట లాభాలు చూపించి, తరువాత రూ.లక్షల్లో ఇన్వెస్ట్మెంట్ చేయిస్తారు మోసం చేస్తారు అని తెలిపారు . దీంతో ఆగకుండా క్రిప్టో కరెన్సీలో కూడా ఇన్వె స్ట్మెంట్ చేయ్యిస్తారు. ఇలా మోసగాళ్ళ వలలో పడితే వారు మీకు ఎటువంటి లా భాలు ఇప్పించక పోగా మీ దగ్గర నుండి నగదును బదిలీ చేయమని రకరకాల మాయమాటలు చెప్పి మీ డబ్బులు మొత్తం లాగేస్తారని, అప్రమత్తంగా ఉండండి అని తెలిపారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ మలి దశ ఉద్య మకారులను ప్రభుత్వం ఆదుకోవాలి అని దగా పడ్డ తెలంగాణ మలి దశ మానుకోట ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకులు అహ్మద్ ఖాన్ అన్నారు. శుక్రవారం మానుకోట గెస్ట్ హౌస్‌లో దగా పడ్డ తెలం గాణ ఉద్యమకారుల ఐక్య వేదిక సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆడ హక్ స్టీరింగ్ కమిటీ 25 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపంఏర్పాటు చేసిన వారు అసలైన ఉద్య మకారులను మరిచి చాలా మంది ఉద్యమ ద్రోహుల పేర్లు పెట్టారని ఆయన ఆ రోపించారు. అలాగే మరో స్టీరింగ్ కమిటీ సభ్యులు దార్ల శివరాజ్ మాట్లాడుతూ కొట్లాడి, కేసుల పాలై, లాఠీ దెబ్బలు తిని జైల్ల కు పోయిన ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్నా నిజమైన ఉద్యమకార్లకు ఎలా ంటి అభివృద్ధి ఫలాలు అందలేదని ఆయన వాపోయారు. ఈ సమావేశం లో స్టీరింగ్ కమిటీ సభ్యులు పుచ్చకాయల రామకష్ణ, సిరిపురం వీరన్న, పొన్నాల యుగంధర్, గుంజే హన్మంతు, ఖయ్యుమ్, ఖైరంకొండ రాము, భూక్యా రాము, చెక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సావాల పేరుతో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కొత్తగూడ

సీఎం కేసీఆర్ ప్రభుత్వ డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించుకుంటున్నారని బీజేపీ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్య జవహర్ లాల్ విమర్శించారు. శుక్ర వారం మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు వాసం మునీందర్ అధ్యక్షతన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 13న ములుగు నియోజకవర్గం లో బీజేపీ వివిధ మోర్చాల నాయకుల సమావేశంపై సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ లో కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తెలంగాణ రాష్ట్రం లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, బీజేపీ జిల్లా కార్యదర్శి భూపతి తిరుపతి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి మురళి, తోటకూరి మధు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ రవి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాలోత్ రావొజీ, బీజేపీ మండల కోశాధికారి తుపాకుల పరుశురామ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె శ్రీను, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు అశోక్,సీనియర్ నాయకులు సింగబోయిన యాకయ్య, ఈసం రామస్వామి, తక్కళ్ళపెళ్ళి సుమన్ రావు, గువ్వ శరత్, తంగెళ్ళ పెళ్ళి శ్రీధర్, గుగులోత్ దేవేందర్, అంగోత్ వినోద్, గుగులోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం ప్రైవేట్ ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో నా ణ్యమైన విద్యను అందిస్తున్నారని నేష నల్ ఉమెన్ రైట్స్ అండ్ చైల్డ్ ఉమె న్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ మహ బూబాబాద్ జిల్లా సెక్రెటరీ సోమా రపు శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగ ంగా శుక్రవారం ఎంపీపీఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి, కేస ముద్రం జడ్పీపి ఎస్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శాంత కు మారి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠ శాలలో పిల్లలను చేర్పించడానికి సంతోషపడుతూ ఫస్ట్,సెకండ్, థర్డ్ క్లాస్ అడ్మి షన్లు ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఉమెన్ రైట్స్ అండ్ చైల్డ్ ఉమెన్స్ ఎం పవర్మెంట్ ఆర్గనైజేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ సోమారపు శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని కోరారు.



తెలంగాణ అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ ఆవిర్భావ వేడుకలలో భాగంగా సంక్షేమ సంబరాలలో ప్రజలకు ఆస్తుల పంపిణీ చేసిన అనంతరం నియోజకవర్గంలోని తొర్రూరులో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం చూడా లన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజలసర్వతో ముఖాభివృద్ధికి పాటుప డుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సబ్బండ వర్గాలకు సరిపోయే విధంగా వారి అభివృద్ధిలో భాగమవుతూ అనేక పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని వాటి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుం డా అభివృద్ధి కూడా జరుగుతున్నదని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవ తరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలం గాణ సంక్షేమ ఉత్సవాలు పాలకుర్తి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. మం త్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్య టించారు. తెలంగాణ సంక్షేమ రంగంలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. తొర్రూరు లో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలు జరిగాయి. తొర్రూరులో తొర్రూరు, పెద్ద వంగర మండలాలకు చెందిన లబ్దిదారులకుఆస్తుల పంపిణీ చేశారు. ఆయా చోట్ల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, గొర్రెల పంపిణీ, బీసీ కులాలకు లక్ష రూపా యల ఆర్థిక సహాయం కు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు అంద జేశారు. అలాగే తొర్రూరు లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు అందజేశారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లలోనే మన పథకాలు, అభివృద్ధి వల్ల దేశానికి ఆదర్శంగా నిలిచాం. సీఎం కెసిఆర్ ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చిందని చెప్పారు. నేడు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాల్లో ఒక మోడల్ గా దేశం లోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాజనీతిని కనబరుస్తూ పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో తెలిపేందుకు తెలంగాణ ప్రగతి ఒక కొలమానం అని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డిఆర్‌డి ఓ, ఆయా శాఖల అధికారులు, నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, మహిళలు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమైనదని, జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ క్షేమశాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ సొంత ఇల్లు అని, సమాజంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది అని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారని, రాజకీయాలలో రాజకీయ నాయకులను ఉన్నత స్థాయికి తీసుకురావడానికి జర్నలిస్టులు కృషి చేస్తారని అన్నారు. జర్నలిస్టుల యూనియన్ ఐజేయు జాతీయ కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎర్ర బెల్లి దయాకర్ రావు కృషి చేస్తున్నారని సమాజంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలని నాయకులపై బుర దజల్లే వార్తలు రాయకుండా మంచి వార్తలు రాయాలని అన్నారు. టి డబ్ల్యూ జే 143 రాష్ట్ర నాయకులు లెనిన్, గాడిపెల్లి మధు మాట్లాడుతూ జర్నలిస్టుల చిరకాల వాంఛ ఇళ్ల పట్టాలు ఇండ్ల స్థలాలకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీ ఫ్లోర్ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగపూరి అశోక్ గౌడ్, జలగం శేఖర్, దేవరకొండ కృష్ణ ప్రసాద్, కృష్ణారెడ్డి, మెరుగు రమేష్ గౌడ్, ఐజేయు నాయకులు దూలం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, లింగాల వెంకటనారాయణ గౌడ్, జర్న లిస్టులు వారి కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



ఆంధ్ర వలస వాదుల పాలన నుండి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముప్పై ఏళ్ల గోస తీరి ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్ లో డి ఆర్ డి ఓ గూడూరు రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ సంక్షేమ సంబరాలు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి తో కలిసి మంత్రి ఎర్రబెల్లి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ గత పాలకులు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. 2014 ముందు ప్రజలకు అందే సంక్షేమాలు నామమాత్రంగా ఉండేవని, నేడు తెలంగాణలో సీఎం కేసీఆర్ రూ.60 వేల కోట్లతో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడంతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల స్థితిగతులకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి సామాజిక వర్గానికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నారని తెలిపారు. త్రాగు, సాగునీరుతో పాటు 24 గంటల ఉచిత కరెంటు, వృత్తిదారులకు చేయూతనిస్తూ ప్రతి సామాజిక వర్గానికి కెసిఆర్ అండగా నిలిచారని తెలిపారు. పదేళ్ల ప్రస్థానంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాలతోనే పదేళ్ల విజయోత్సవ సభలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. వ్యక్తిగత అభివద్ధి కంటే సమాజ అభివృద్ధి కోసమే పాటుపడాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన వారే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, వారిని గ్రామాల్లో నిలదీయాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆయా పాలిత రాష్ట్రాల్లో అమలు చేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వడగళ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు రూ.పదివేలు ఆర్థిక సహాయం అందించిన ఘనత దేశంలోనే తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్ కు దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం లోని ఆలయాలను టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రాలుగా అభివద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతిభగల మహిళలను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలన్నీ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అనేక ఆత్మబలి దానాలు, పోరాటాలు అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కంటే కొట్లాడి తెలంగాణను సాధించిన కేసీఆర్ ను మరువద్దని ప్రజలకు సూచించారు. అనంతరం పాలకుర్తి కొడకండ్ల, దేవరుప్పుల మండలాలలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు బీసీ సంక్షేమ శాఖ నుండి చేతివృత్తుల వారికి లక్ష సహాయాన్ని చెక్కుల రూపేనా అందజేశారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, ధారావత్ జ్యోతి, బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటిసి శ్రీనివాసరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, జీసీసీ మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీ నాయక్, వర్ధన్నపేట ఏసిపి సుందరగిరి శ్రీనివాసరావు, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఏపిఎం రాచకొండ రమణచారి లతో పాటు పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వచ్చే ఆదివారం ఈ నెల 11న నిర్వహించే గ్రూప్ -1 పరీక్షల నిర్వహణ కో సం జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య తె లిపారు. హైదరాబాదు నుండి టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, పాఠశాల వి ద్యాశాఖ కమిషనర్ దేవసేనలు జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, సంబంధ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష లకు హాజరయ్యే అభ్యర్థులు పాటించాల్సిన నియమాలను వివరించారు. పోలీస్ తదితరశాఖల సహకారంతో పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని, పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశించారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

వంగ సుదర్శన్ రెడ్డినగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జంగం రాజలింగం అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించాలని కోరగానే ముందుగా సర్పంచ్ కోనేటి స్వామి రూ.5వేలు, వంగ రత్నాకర్ రెడ్డి రూ.5వేలు,నల్ల నాగుల వెంకట చారి రూ.5వేలు, ముశిని రాజు రూ.2వేలు, బావన్ల కృష్ణంరాజు రూ.2వేలు, గొడుగు శ్రీనివాస్ రూ.2వేలు, పూర్ణచందర్‌రెడ్డి రూ.2వేలు గ్రామస్తులందరూ సుమారు రూ.50 వేలు ఆర్థిక సహాయంగా మృతుడికి భార్య అన్నపూర్ణ కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చవాన్ నరేష్, సత్యనారాయణ, రాజు ,చిలక బాలయ్య, అన్వర్, సిద్ధిరాములు, రామచంద్రం, శ్రీకాంత్ , ధనంజయ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. సాల్వాపూర్‌లో గతవారం తన్నీరు ప్రవీణ్ కుమార్ ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చనిపోవడం జరిగింది. చాలా నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి తమ తోటి అయినంత సహాయం బిజెపి ఆధ్వర్యంలో ప్రవీణ్ కుటుంబానికి రూ.12,500 ఆర్థిక సాయం చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు సోమిరెడ్డి గ్రామ అధ్యక్షుడు చీర్ల మల్లేశం, గూడెం కనకయ్య, చీరల కృష్ణ, పబ్బోజు శ్రీహరి , నిమ్మల రాజు, శ్రీకర్ గౌడ్, బొల్లారం రాజు, కీసరి భిక్షపతి, రఘుపతి, కృష్ణ బత్తిని, పవన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు.

పిట్టల రవీందర్‌కు సన్మానం

జనగామ : తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకారా సంఘాల సమాఖ్య చైర్మన్ పిట్టల రవీందర్ ని జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ఎమ్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘము జిల్లా నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు.

12న పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 12న పోలీసుల ఆధ్వర్యంలో పాలకుర్తిలో 2కే రన్ నిర్వహిస్తున్నామని వర్ధన్నపేట ఏసీపి సుందరగిరి శ్రీనివాసరావు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2కె రన్ వాల్ పోస్టర్ ను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల పోలీసుల ఆధ్వర్యంలో పాలకుర్తిలో ఉదయం ఆరు గంటలకు 2కే నిర్వహిస్తున్నామని తెలిపారు. 2కే రన్ లో మూడు మండలాలకు చెందిన అధికారులతో పాటు, ప్రజాప్రతినిధులు, యువతి, యువకులు, క్రీడాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, యాకూబ్ హుస్సేన్, మునావత్ రమేష్ నాయక్, డేవిడ్ లతో పాటు నాయకులు పాల్గొన్నారు.

స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు పాలకుర్తి నియోజక వర్గం ముద్దుబిడ్డ చాకలి ఐలమ్మ పేరుతో పాలకుర్తిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చే యాలని రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మైలారం వెంకటేశ్వర్లు, ఏదునూరి మదర్‌లు కోరారు. శుక్రవారం పాలకుర్తిలో రజక వత్తిదా రుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావకు వినతి పత్రాన్ని అందజేశారు.

స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రజక వత్తిదారుల డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర , జిల్లా నాయకులు భూమ రంగయ్య, లొంక ఐలయ్య, రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, దూదిగాని లింగయ్య, సీతారాంపురం సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, చిట్యాల సంధ్యారాణి, పొలాస సోమయ్య, పోలాస వేణు, జ్యోతి, పైండ్ల రవి, కొమురయ్య, లొంక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి బాసటగా కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-పాలకుర్తి

రైతాంగానికి బాసటగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అండగా ఉందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు లకు గిట్టుబాటు ధర పెంచిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

సమస్యల పరిష్కారానికి ఎస్‌టియూ అలుపెరగని పోరాటం

నవతెలంగాణ-తొర్రూరు



ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కారానికి ఎస్‌టీయూ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకరచారీ అన్నారు. ఎస్‌టియు 76వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా శుక్రవారం తొర్రూ రు పట్టణ కేంద్రంలోని స్థానిక హైస్కూల్లో ఎస్టియు జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరచారి మాట్లాడుతూ ప్రస్తుత పీఆర్సి గడు వు జూన్‌లో ముగియ నుందని, కొత్త పీఆర్సి ఈ ఏడాది జులై 1 నుంచి అమలు కావాల్సి ఉందన్నారు. దానికోసం నేటికీ కమిటీ ఏర్పాటు చేయకపోవడం బాధాక రమన్నారు. 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన 33 నెలల ఏరియల్ నేటికీ విడుదల చేయకపోవడం సరికాదన్నారు. గ్రేడ్-2 పండితులు, పీఈటల ప దోన్నతుల న్యాయమైన చిక్కులను తొలగిం చేందుకు ప్రభుత్వం కృషి చేయాల న్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియు దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి అసోసియేట్ అధ్యక్షుడు యాకయ్య, జిల్లా కార్య దర్శి చంద్రమౌళి, నాయకులు రమేష్, హరికృష్ణ చారి, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, వెంకన్న పాల్గొన్నారు.

మండలంలో బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం



బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో మండల విద్యా ధికారి బి.పూల్‌చంద్ పాల్గొని విద్యా ర్థుల తల్లితండ్రులను ప్రభుత్వ పాఠ శాలలో చేర్పించండని సూచించటం జరిగింది. నాణ్యమైన విద్య, పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం, రెండు జతల బట్టలు, ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. కావున తల్లిత ండ్రులు ఒక్క సారి ఆలోచించండి అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో మంచి విద్య అందిస్తున్నామని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, బాలుర ఉన్నత పాఠశాల ఇం చార్జి ప్రధానోపాధ్యాయుడు లింగరాజు, యుపిఎస్ రంగాపురం ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయుడు రంగన్న, వేణుగోపాల్ రెడ్డి, ధనుంజయ, రవీందర్, కౌసల్య, దస్త గిరి, లక్ష్మీనారాయణ, అరుణ, గాయత్రి, రూప్ల, రాంజీ, మంగీలాల్, లింగ్యా, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గౌరీ శంకర్ నియామకం

నవతెలంగాణ-తొర్రూరు



మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు, తొర్రూరు వాసి ప్రొద్దుటూరి గౌరీ శంకర్ ను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ శుక్రవారం హైదరా బాదులోని చింతల్ బస్తీలో గల ఆర్య వైశ్య మహాసభ కార్యా లయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియా మక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవ త్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆర్యవైశ్య కుటుంబాలకు ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిని ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భం గా గౌరీ శంకర్ మాట్లాడుతూ తన నియామకాన్ని సహకరించిన రాష్ట్ర, కేంద్ర కమిటీ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మజీద్ ఏ రహమానియా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా ఎండి. ఆఫీజ్ , కార్యదర్శిగా ఎండి. నూరుద్దీన్, కోశాధికారిగా ఎండి. రఫీఖాన్, ఉపా ధ్యక్షులుగా ఎండి నయీమ్‌లను కేసముద్రం స్టేషన్ గ్రామకమిటీ నూతనంగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

అక్రమంగా లారీలో తరలిస్తున్న ఖనిజ రాయి పట్టివేత

నవతెలంగాణ-గార్ల



తెల్ల రాయి గుట్ట నుండి అక్రమంగా లారి లో తరలిస్తున్న ఖనిజ రాయి వాహనాన్ని పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోట్యానాయక్ తండా సమీపంలో ఉన్న తెల్ల రాయి గుట్ట నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా లారి లో తరలిస్తుండగా పుల్లూరు సమీపంలో తెల్లవారుజామున పోలీసులు పెట్రో లింగ్ నిర్వహిస్తుండగా 80 వేల రూపాయల విలువ చేసే తెల్ల రాయి ఖనిజంతో రవాణా చేస్తున్న లారి ని పట్టుకొని పోలీసు స్టేషను కు తరలించి సిజ్ చేసినట్లు తెలిపారు.అక్రమంగా ఖనిజ రాయిని లారి లో తరలిస్తున్న గుగులోత్ భీమా,దేవుల వెంకట గురువులు, దేవుల వెంకటేశ్వర రావు లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సివిల్ ఆస్పత్రిలో వైద్యులు నియామకం

నవతెలంగాణ-గార్ల

మండల ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువగా అందించడానికి స్థానిక సివిల్ ఆస్పత్రిలో మరో ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులను జిల్లా వైద్య అధికా రులు నియమించినట్లు ఆస్పత్రి సూపర్‌డెంట్ టి.రాజేష్ తెలిపారు.స్థానిక సిహెచ్ సి ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనరల్ సర్జన్ విభాగంలో డాక్టర్ వీనీల్ రెడ్డి, చెస్ట్ ఫిజిషియన్ విభాగంలో డాక్టర్ సతీష్, చర్మ వ్యాధుల విభాగంలో డాక్టర్ అర్జున్‌లు స్థానిక సివిల్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో వైద్య అధికారులు రాజ్ కుమార్ జాదవ్, హన్మంతరావు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- లింగాలగణపురం

మండలంలోని నేలపోగుల గ్రామంలో ఇటీవలే సిద్ధిని నర్సయ్య అనారోగ్యం తో మృతి చెందిగా శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాం తి కలగాలని భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల నర్సయ్య అందించారు. వీరితోపాటు ఈకార్యక్రమంలో ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు కందగట్ల భాస్కర్ గోగు కొమురయ్య మైల ఉప్పలయ్య బండి సోమయ్య, మైల చిన్న సోమయ్య, వడ్లకొండ సత్తయ్య, మోతికే సోమయ్య,గోగు పెద్ద కొమురయ్య,యూత్ నాయ కులు ఆవుల హరీష్, గొలనకొండ నాగరాజు గుగ్గిళ్ళ ప్రభాకర్, ఆకుల సాయి, గుగ్గిళ్ళ సాగర్, వడ్లకొండ అఖిల్, ఉదయ్, బన్ని సుదర్శన్, సతీష్, దుర్గా ప్రసాద్ ఉదయ్ శివశంకర్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడిచర్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ స్థానిక భిక్షపతి మృతి చెందగా శుక్రవారం వారి పార్థివ దేహానికి పూల మాలవేసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు నరసింహులు నివాళులర్పించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, వడిచెర్ల గ్రామ శాఖ అధ్య క్షులు జోగు పరశురాములు, గ్రామఉపసర్పంచ్ చిట్కుల వెంకటేశ్వర్లు, మాజీ ఎం పిటిసి జోగు సోమ నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ గండి అంజయ్య, పోరెడ్డి రం గారెడ్డి గండి నరసయ్య, కానుగంటి కిష్టయ్య, కోతి రాములు, ఎరుకల రాములు అన్నపురం శ్రీను, కెమిడీ యాదగిరి, ఎండి యాకూబ్, సల్ల సత్యం, పసునూరి ఉపేందల్, జోగు ఉపేందర్, యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినియోగంలోకి చెలిమె బావి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాకలోని మంచినీటి చేలిమే బావిలోని నీటిని శుక్రవారం మల్టీపర్పస్ సిబ్బంది భారీ మోటార్ల సహాయంతో నీటిని బయటికి పంపిం గ్ చేశారు. గత నాలుగు రోజుల క్రితం బావిలో మూడున్నర మీటర్ల అతి పొడవైన కొండచిలువ కనిపించడంతో సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు బావిలో నుండి కొండచిలువను వెలికి తీసి అడవి ప్రాంతంలో వదిలేశారు. చెలిమి బావిని వినియోగంలోకి తేవడానికి మోటార్లతో నీటిని బయటకు పంపింగ్ చేయించి, బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించారు. గతంలో మాదిరిగానే బావి నుండి మంచినీటిని వినియోగించుకోవచ్చని సర్పంచ్ ప్రకాష్ రెడ్డి గ్రామస్తులకు తెలియజేశారు. మంచినీటి బావిని వినియోగంలోకి తెచ్చిన సర్పంచికి గ్రామస్తులు కతజ్ఞతలు తెలియజేశారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహ నగరపాలక సంస్థ పరిధి 23వ డివిజన్ కొత్త వాడకు చెందిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర అవత రణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో శు క్రవారం తెలంగాణ సంక్షేమ దినోత్సవ కార్యక్రమంను పురస్కరిం చుకొని మాజీ కార్పొరేటర్ యేలుగం లీలావతి సత్యనారాయణ, 9 కల్యాణ లక్ష్మి చెక్కులు మూడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసారు. లబ్దిదారులకు చెక్కులు అందడం తో ముఖం లో ఆనందం వ్యక్తం చేశారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సంక్షేమ సంబురాల కార్యక్రమంలో వినయ భాస్కర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే వారి అభివద్ధి తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ ఆత్మబంధు సీఎం కేసీఆర్ అని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్ అందిస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను అమలుచేస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్లు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం చేస్తూ సమీక త కలెక్టరేట్లు, పోలీస్ కమిషనరేట్ల అభివద్ధి, నూతన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేస్తూ రెండోవిడత గొర్రెల పంపిణీలో భాగంగా 24మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేసిందని 108మంది కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు రూ.1,08,12,528 విలువైన చెక్కులు, జీవోనెంబర్ 58, 59 కింద నిరుపేదలైన వారికి పట్టాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ,మేయర్ గుండు సుధారాణి ,కలెక్టర్ సీక్త పట్నాయక్ , అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ లలితయాదవ్, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ప్రజాగర్జన గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామం నందు సిపిఐ కాజీపేట మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి ఆధ్వర్యంలో ప్రజా గర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11న సిపిఐ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొట్టు బిక్షపతి, రాంపూర్ గ్రామ కార్యదర్శి మంద సుమన్, సీనియర్ నాయకులు మునిగాల ఐలయ్య, మహిళాసమాఖ్య మునిగాల రజిత, మునిగాల స్వామి, వేరుపుల ఉపేందర్,గడ్డం రాజుగౌడ్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

వందల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఎన్నికలకు సన్నాహాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరున అధికార ప్రభుత్వం విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ, దొరగారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా, రాబోయే ఎన్నికలు లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వ ధనాన్ని తమ ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రెండవసారి అధికారంలోకి వచ్చినాక కనీసం గ్రామపంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా, సర్పంచులను అప్పుల పాలు చేసి, ఇప్పుడు దశాబ్ది ఉత్సవాల పేరిట వేలాది రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని రాబోయే రోజుల్లో అధికార పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

మహిళలు మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి

నవతెలంగాణ-కాజీపేట

మహిళలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి సెల్ఫ్ డిఫెన్స్ అవసరమని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రం వరంగల్ జిల్లా అధికారిని పి జయశ్రీ అన్నారు. కాజీపేట మండలం మడికొండనందుగల దుర్గాబాయి మహిళా శిశు,వికాస కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మేనేజర్ జయశ్రీ అధ్యక్షతన ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళలకు సాంస్కతిక, సెల్ఫ్ డిఫెన్స్, హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్, హెల్త్ అవేర్నెస్ స్కిట్ చేపించడం జరిగిందని, వీటితోవిద్యార్థులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండటంతో పాటు తమను తాము రక్షించుకోవడం సులభతరంగా ప్రతి ఒక్కరు ఆరోగ్య సూచనలు పాటించాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాంగణ సిబ్బంది హేమారాణి, కష్ణవేణి, కళ్యాణ్, ప్రత్యూష కస్తూరి పుష్ప శైలజ మధు యాదగిరి సోనీ మమత పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయం

నవతెలంగాణ-కాజీపేట

ఓరుగల్లు సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి సాంబశివ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్‌లో జూన్ 6, 7, 8వ తేదీల్లో జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీల్లో పాల్గొని పలు పతకాలను సాధించి అనంతరం రైలులో శుక్రవారం కాజీపేట జంక్షన్ కు చేరుకున్న క్రీడాకారులకు ఆయన ఆధ్వర్యంలో పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. మిఠాయిలను పంపిణీ చేసి కోచ్ వినయ్, జాతీయ స్థాయి క్రీడాకారులు తాబేటి శ్రీకరన్, అఖిల్, విష్, విరి, విలున్నవ్ లను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు అండర్ 11 ఏళ్ల విభాగంలో బాలుర జట్టు 2వ స్థానం, 13 ఏళ్ళ బాలుర,బాలికల విభాగంలో 3వ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాబేటి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, కోచ్ తాబేటి నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్, పలువురు క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు
'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-చెన్నారావుపేట



'దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా..?' శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో ప్రచురించిన వార్తపై గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. సర్వేనెంబర్ 191లో మండలంలో పాత మగ్దంపురంలో నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి లోలెవెల్ బ్రిడ్జి పక్కన సుమారు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారంటూ ఆదివారం 'నవతెలంగాణ'లో ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. 'నవతెలంగాణ' కథనంతో పంచాయతీ, రెవెన్యూ యంత్రంగా కదిలింది స్థానిక ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి స్పందించారు. శుక్రవారం కబ్జా స్థలాన్ని కార్యదర్శిశంషుద్దీన్, పంచాయితీసిబ్బందితో హెచ్చరిక బోర్డులు పెట్టారు.

నా కొడుకును హత్య చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-హస్నకొండ

ఐదు సంవత్సరాల క్రితం ఒక పెళ్లి భరత్ స్నేహం పేరు కొంతమంది స్నేహితులునమ్మించి తీసుకువెళ్లి కూల్ డ్రింక్‌లో విషంకలిపి హత్యచేసిన వారిని శిక్షించాలని తండ్రి మురళీధర్ వేడుకుంటున్నాడు. శుక్రవారం ఆయన వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లికి చెందిన ఆషాడపు దశరథం మాట్లాడుతూ 2018 మే 9న మండల హరీష్ అనే వ్యక్తి పెళ్లి భరత్ కోసం 9 మంది స్నేహితులు తన కుమారుడిని పథకం ప్రకారం తీసుకువెళ్లి హత్య చేశారని ఆరోపించారు. ఈ విషయమై 2018 మే 10న వంగర పోలీస్ స్టేషన్లో తన కొడుకు హత్యపై ఫిర్యాదు చేసానని అప్పుడు ఉన్న ఏఎస్ఐ మురళీధర్ పోస్టుమార్టం చేసే టైంలో తనపై తెల్ల పేపర్ పై సంతకం చేయించుకుని నేను ఇచ్చిన పిడిషన్ ను మార్చారని ఆరోపించారు నేను ఇచ్చిన ఫిర్యాదులో చెవి ముక్కు నుండి రక్తం నల్లగా వచ్చిందని ఎవరెవరు ఏ టైంలో తన కొడుకుకు ఫోన్ చేశారో వివరాలు ఇచ్చానని కానీ మార్చిన పిటిషన్ లో ఇవేవీ లేవన్నారు. 2018 నవంబర్ 3న అప్పటి ఎస్సై ఉపేందర్ దర్యాప్తు చేసి హుస్నాబాద్ కోర్టుకు సిడిఆర్‌లు చూపించక పోలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించాలని దోషులను తప్పించుకునేలా రాజకీయ నాయకులు అండతో జడ్జ్ కూడా లేఖ రాశారని దాంతో విచారణని 2019 ఏప్రిల్ 29న 9 మంది దోషులను హైదరాబాద్ కి టెస్ట్‌లు చేయాలని ఆదేశించారు. పోలీసులు టెస్టు రిపోర్టులను పక్కకు పెట్టి అన్ని ఫేక్ రిపోర్టులు సృష్టించి మూడు నెలల తర్వాత తెప్పించి కేసును మిస్టరీగా పక్కకు పెట్టారని అన్నారు. నా కొడుకును హత్య చేసిన వారిని శిక్షించాలని రూ. 10 లక్షల అప్పు తీసుకొని అయిదు సంవత్సరాలగా తిరుగుతున్న న్యాయం జరగడం లేదన్నారు. నాటి సిపి రవీందర్ నుండి నేటి సిపి రంగనాథ్ వరకు అనేకమార్లు కలిసిన దోషులకు శిక్ష పడడం లేదని ప్రస్తుతం సిపి రంగనాథ్ కేసును తిరిగి రీఓపెన్ చేశాడని 9 మందిని నార్కో పరీక్షలు చేయాలని కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన ఇంతవరకు ఆ ఊసే లేదని అన్నారు.

రాష్ట్రానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనుడు కేసీఆర్ : ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్ర బోస్‌వంటి మహానేతలు దేశానికి స్వతంత్రం తెస్తే మలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఘను డు కేసీఆర్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం తెచ్చారని పంచా యతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభివర్ణించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కిష్టాపురం క్రాస్ రోడ్డు వద్ద విఆర్ గార్డెన్‌లో తెలంగాణ సంక్షేమ పథకాల సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రికి మహిళలు పూల వర్షం, కోలాట ఆటపాటలతో స్వాగతం పలికారు. డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని నాడు-నేడు అభివృద్ధిని కళ్లకు కట్టినట్లు చూపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి నా వెంటే ఉంటున్న రాయపర్తి మండల ప్రజల కష్టాలు తీర్చడానికి ఎంతటి ప్రయత్నమైనా చేస్తానన్నారు. వ్యక్తిగత అభివృద్ధి గురించి మాట్లాడడం ముఖ్యం కాదని సమాజం,గ్రామాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతున్నాయా చూడాలన్నారు. గ్రామాలు బాగుపడితే భవిష్యత్ తరాలు బాగుపడతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్ తెలంగాణ సాధించకుంటే మన పరిస్థితి దారుణంగా ఉండేది అనిపేర్కొన్నారు. తెలంగాణ ఇస్తేరాష్ట్రం ఎడారి అవుతుందన్న ఆంధ్ర పాలకులు రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నారని ఎద్దేవా చేశారు.

తెలంగాణరాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇవ్వలేదని కేసీఆర్ చేస్తున్న ఉద్యమాన్ని చూసిభయపడి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిందన్నారు. మైలారం రిజర్వాయర్ తేవడానికి అనేక ఇబ్బందులు పడినట్లు తెలిపారు. మైలారం రిజర్వాయర్‌లోకి నీళ్ల తేవడానికి దెబ్బలు పడినట్లు తెలిపారు. కేసీఆర్ మనసున్న మహారాజు అని కాళేశ్వరం ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి నీరును అందించారని కొనియాడారు. మృగ శిర రోజున గ్రామాలకు గుండెకాయ వంటి చెరువుల వద్ద పండుగ చేసుకోవడం సంతోషకారం అన్నారు. తండాలను సైతం గ్రామపంచాయతీ చేసి వారికే పరిపాలన పగ్గాలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. తదుపరి సంక్షేమ పథకాల చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవత్సకోట, డిఆర్డిఏ పిడి సంపత్ రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ రాంమ్మోహన్, బిల్లా సుధీర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహా నాయక్, పిఎసిఎస్ చై ర్మన్‌రామచంద్రా రెడ్డి,ఎస్సీ,బీసీసెల్ మండల అధ్యక్షు డు గారె నర్సయ్య, చెవ్వు కాశినాధం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్‌లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో మొదటి స్థానంలో తెలంగాణ

నవతెలంగాణ- శాయంపేట



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఆసరాపింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్లు, దళిత బంధు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ సంక్షేమ పథకాలు - ఊరూరా సంబరాలు కార్యక్రమం స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని మాట్లాడారు. శాయంపేట మండలంలోని 7084 మంది ఆసరా పింఛన్ లబ్దిదారులకు ఇప్పటి వరకు 100 కోట్ల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి మండలానికి 13కోట్ల12లక్షల చెక్కులు అందించామని, దళిత బంధు పథకంలో 10 మందికి కోటి రూపాయలు, రైతుబంధు ద్వారా 19 కో ట్ల 50 లక్షల రూపాయలను అందించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 400 పైగా మండలాలు ఉన్నాయని, సంక్షేమ పథకాల అమలుకు ఎన్ని కోట్లు కేటాయించారో ప్రజలు గమనించాలని అన్నారు.

రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడ్డ తర్వాత పరిస్థితిని ప్రతి ఒక్కరు మననం చేసుకో వాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి కెసిఆర్ తెలంగాణ ప్రాంతంపై అధ్యయనం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించాక, బంగారు తెలంగాణ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడంతో సాగునీటి సమస్య తొలగిపోయిందన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన జలాలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది రైతులకు రైతు బీమా అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం 88మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, 16 మందికి మంజూరైన సీఎంఆర్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహశీల్దార్ చలమల్ల రాజు, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

నాగసముద్రం చెరువు మట్టి తవ్వకాలను నిలిపివేయాలి

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని నాగసముద్రం చెరువు నుండి భారీ ఎత్తున చేపడుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తహరాపూర్ గ్రామానికి చెందిన ఇటుకబట్టి నిర్వాహకులు ఇటుక తయారీ మట్టి కోసం నాగసముద్రం చెరువులో మట్టి తవ్వకాలు చేపడుతున్నారని, నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు మట్టి తవ్వకాలు చేపట్టి నల్లమట్టిని తరలిస్తున్నారని అన్నారు. దీంతో భూగర్భ జలాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మట్టి తవ్వకాలు చేపట్టినచోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. అనేక సందర్భాలలో చిన్నారులు, విద్యార్థులు చెరువులలో ఈతకు, బహిర్భూమికి వెళ్లి చెరువులో లోతు తెలియక మత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. వాల్టా చట్టాన్ని రక్షించాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ అధికారులు గత నాలుగు రోజులుగా మట్టి తవ్వకాలు చేపడుతూ టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా చెరువు మట్టిని ఇటికబట్టి పరిశ్రమకు తరలిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. చెరువు మట్టిని వ్యవసాయ భూములలో పోయడానికి అనుమతులు ఇస్తారని, ఇటుక బట్టి పరిశ్రమకు అనుమతులు ఎలా ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. ఇంటి పనులకు ఒకటి రెండు ట్రాక్టర్ల మొరం తరలిస్తే అధికారులు హడావుడి చేసి ట్రాక్టర్లను సీజ్ చేసి జరిమానాలు విధిస్తున్నారని, భారీమొత్తంలో నల్లమట్టి తరలిస్తున్న అధికార యంత్రాంగం, రాజకీయ నాయకుల నుండి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనాఅధికారులు తక్షణమే స్పందించి నాగసముద్రంలో మట్టి తవ్వకాలను ఆపించి, ఇటుక బట్టి నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

సంక్షేమ పథకాలు అందించడంలో కేసీఆర్ మేటి



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి కేసీఆర్‌ను దేశం కోరుకుంటు న్నదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. తె లంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వరంగల్ గౌచ ర్ల రోడ్డులోని జిఎంగార్డెన్స్‌లో తెలంగాణ సంక్షేమ దినోత్సవ కార్యక్రమం అంగరం గ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యతో కలిసిపాల్గొన్న ఆయన తూర్పు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో 95మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అదేప్రాంగణంలో వరంగల్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గొర్రెల పంపిణీ లో లబ్దిదారులు అయినా యాదవ్ లకు ఆరు యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమిమ్, స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ, ఆర్డీవో మహేందర్ ఏసిపి బోనాల కిషన్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కావేటి కవిత రాజు యాదవ్, దిడ్డి కుమారస్వామి, అరుణ సుధాకర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, టిఆర్ఎస్ నాయకులు భోగి సురేష్, పల్లం రవి అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు,అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బావిలోపడి డ్రైవర్ దుర్మరణం

నవతెలంగాణ-చెన్నారావుపేట

కుటుంబాన్ని పోషించుకోడానికి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేయడానికి వెళ్లిన వ్యక్తి అదుపుతప్పి ట్రాక్టర్‌తో సహా వ్యవసాయ బావిలో పడి మతి చెందిన సంఘటన లింగాపురం గ్రామపరిధిలోని మేగ్యా తండాలో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేగ్యా తండాకు చెందిన అజ్మీర కీమా(42) రోజువారీగా వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అప్పుడప్పుడు ట్రాక్టర్ డ్రైవర్‌గా వెళ్తుంటాడు.ఇదే క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ఇదే తండాకు తన చిన్నాన కుమారులైన శివ, శ్రీనులకు చెందిన ట్రాక్టర్‌తో బానోతు రవికి చెందిన చెలుక దున్నుతుండగా రివర్స్ తీసే క్రమంలో సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో ట్రాక్టర్ తో సహా పడిపోయాడు.ఆ సమయంలో గణేష్ అనే వ్యక్తి చూసి కుటుంబ సభ్యులకు తండా వాసులకు సమాచారం అందించడంతో వారువచ్చి చూడగా బావిలో నీళ్లు ఎక్కువగా ఉండడంతో మూడు నాలుగు మోటర్లతో నీళ్లనుతోడి మృతదేహాన్ని బయటకు తీశారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేటకు తరలించగా పోస్ట్‌మార్టం అనంతరం మతదేహాన్ని గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.మతుడు కీమా భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట మహేందర్ తెలిపారు.

నిరుపేద కుటుంబానికి చెందిన కీమా మతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని లింగాపురం సర్పంచ్ తప్పేట రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ : చల్లా

నవతెలంగాణ-దామెర



బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల లో సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ దేశంలోనే మనం నెంబర్‌వన్ స్థానంలో ఉన్నామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దామెర మండలంలోని ఏఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాకముందు వచ్చాక పరిస్థితులను ప్రజలు గమనించాలని ముఖ్యంగా యువత తెలుసుకోవాలని అన్నారు. ఆనాడు పల్లెల్లో కరెంటు ఉంటే వార్త ఈనాడు కరెంటు పోతే వార్త అని అన్నారు .కెసిఆర్ ముందు చూపుతో నేడు దేశంలో 24 గంటల కరెంటును అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. ఆనాడు ఆంధ్ర పాలకులు కుట్రపూరితంగా మన ప్రాంతం నిధులను మరలించుకున్నారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావడం మన అదష్టం అని అన్నారు. అనంతరం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ చుక్లా ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీపీలు ,జడ్పిటిసిలు ,ఆరు మండలాలకు చెందిన గ్రామ సర్పంచ్లు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే పిల్లలను చేర్పించండి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో నే చేర్పించాలని ఎంఈవో చదువుల సత్యనారాయణ రావు తెలిపారు. మండలం లోని గోపనపల్లి, అనంతారంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు,ఎస్ఎంసీ సమక్షంలో 7వ రోజు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు వు రు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోపనపల్లిలో జరుగుతున్న మనఊరు-మన బడి అభివద్ధి పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు లింగమూర్తి, పూర్ణచందర్, సర్పంచ్ పంజా మహేష్,ఎంపిటిసి సూర రమేష్, అనంతారం గ్రామ సర్పంచ్ తౌటి దేవేందర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫర్, కుమారస్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం, ప్రణయ్ కుమార్, దామోదర్, కరుణాకర్, శ్వేత, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర, సరిత ఎస్ఎంసి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

వేలేరు : మండలకేంద్రం వేలేరులోని జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం నాగకుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయలను వివరించే డీజే పాటలు, మాటలు , కరపత్రాల పంపిణీతో ఇంటింటి ప్రచారం చేస్తూ వేలేరు, ఆవాస ప్రాంతాలలో శుక్రవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచుల ఫోరం మండల అధక్షులు, వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి ప్రభుత్వపాఠశాలల్లో సకల సదుపాయాలతో, సుశిక్షుతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం గదులు, వర్క్‌బుక్స్, నోటుబుక్స్ లాంటి సదుపాయలు ఎన్నో ఉచితంగా అందజేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు పంపి ఆర్థిక భారాన్ని మోయకండన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగకుమారి, ఎస్ఎంసి చైర్మన్ తిరుమల, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ జెడ్పిహెచెస్ ఉపాధ్యా యులు వీరయ్య, గడ్డి శ్రీనివాస్, శ్రీనువిద్యానంద్, రాజన్న , సారయ్య , బొల్లం కుమారస్వామి,ఉమాదేవి, స్వరూప,రాదిక, ఎంపిపిఎస్ వేలెరు ఉపాధ్యాయులు విజయ, మాధవి, అటెండర్ అంకుశావలి, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నియోజకవర్గస్థాయి కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోతో శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో తూర్పుతండా గ్రామం నుండి సుమారు 30 మంది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ శుక్రవారం కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆమె సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పుతండా ఉపసర్పంచ్ యుగంధర్, పార్టీ అధ్యక్షుడు జాటోతు తిరుపతి ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జి నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎల్లవేళలా అందుబాటులోఉంటామన్నారు. తూర్పుతండాలో జరుగుతు న్న అక్రమాలపై ఉన్నంత అధికారులతో పోరాడుతామన్నారు. టీఆర్ఎస్ పార్టీ జెడ్పీటీసీ పేదవర్గాలకుచెందిన కృష్ణ భూములను ఆక్రమించుకోవడం తగదన్నారు. సత్వరమే అధికారులు దగ్గరికివెళ్లి ఆయనపై ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సువార్త, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు భానోత్ భాస్కర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్రంలోని గీత కులస్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వానికి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన కుల వృత్తుల జాబితాలో కల్లుగీత వృత్తిని చేర్చి గౌడన్నలకు న్యాయం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని వడ్లకొండ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ డి.దేవేందర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వడ్లకొండ గ్రామానికి చెందిన తాటికాయల రాజు (36) అనే వ్యక్తి బుధవారం అనంతారం గ్రామంలోని బంధువుల గృహప్రవేశం కార్యక్రమానికి వెళ్లి గురువారం సాయంత్రం 6 గంటలకు వడ్లకొండకు బయలుదేరి వెళ్లాడు. రాజు రాత్రి10గంటల సమయమవుతున్నా తిరిగి అనంతారంకు రాకపోవడంతో ఆందోళన చెందిన రాజు భార్య రజిత తన సోదరుడు నవీన్, కుమారుడు రవితేజలకు విషయం చెప్పడంతో వెతుకుతూ వెళ్లారు. మార్గం మధ్యలో వడ్లకొండ-ఉప్పరపల్లి రోడ్డులో రహదారి పక్కన ద్విచక్ర వాహనం పడి ఉండగా రాజు తలకు బలమైన గాయమై ఉన్నాడు. దీంతో వెంటనే వారు 108 సమాచారం అందించడంతో వచ్చిన టెక్నీషన్‌లు పరిశీలించి రాజు మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఆలంకానిపేట ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ్ కుమార్ అన్నారు. మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలుగా పనిచేసిన అరుణకుమారి, యాదమ్మలు పదోన్నతితో బదిలీ అయ్యారు. ఈ సందర్భగా వైద్య సిబ్బంది శుక్రవారం ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన అరుణ కుమారి హనుమకొండ జిల్లా రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, యాదమ్మ ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సూపర్‌వైజర్లుగా పదోన్నతిపై వెళ్లారు. వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు, పదవి విరమణ తప్పదన్నారు. ఎక్కడ పనిచేసిన సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సునీత, సూపర్వైజర్ రాజు, ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి, సిబ్బంది వినోద, సుజాత, ప్రభ, కరుణ, దివ్య, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

2 కే రన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 12న ఉదయం 5:30 గంటలకి వరంగల్ సబ్‌డివిజన్ పోలీస్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ రన్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వరంగల్ డివిజన్ పోలీసులు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 2 కిలో మీటర్ల రన్‌లో ఏజ్ క్యాటగిరిల వారీగా ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పోలీస్‌ఉన్నతాధికారులు, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వెల్లడించారు. తెలంగాణ రన్‌లో పాల్గొనే వారు ఈ నెల 11న సాయంత్రం 5 గంటల వరకు వారి పేర్లను వారిసంబంధిత పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి టీ షర్టు ఇవ్వడం జరుగుతుందన్నారు. 2కే రన్‌లో పాల్గొనేవారు మట్టెవాడ పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712685005, ఆజంజాహిమిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ నెంబర్, 8712685006, ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ 87126 85007లో సంప్రదించాలన్నారు.

గర్భస్రావం చేస్తే కఠినచర్యలు : డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మట్టెవాడ

అవసరం లేకున్నా గర్భస్రావం చేస్తే సంబంధిత వైద్యాధికారి, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పిసిపిఎన్‌డిటి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఖాజీపేట వెంకటరమణ అన్నారు. శుక్రవారం జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో గర్భస్థ పిండ లింగనిర్ధరణ కేంద్రాల పనితీరు, కేంద్రాల్లో జరుగు లోపాలు మొదలగు అంశముల గురించి విపులంగా చర్చించినారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ డిఎంహెచ్వో మాట్లాడుతూ ఎవరైనా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అవసరము లేని అబార్షన్లు చేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇటీవల కాలంలో కొందరు పిసిపిఎన్‌డిటి చట్టవ్యతిరేకంగా అబార్షన్లు చేసినందుకు వారిపైన చట్ట ప్రకారము చర్యలు జరుగుతున్నావని తెలిపినారు. డాక్టర్ భేతి కవిత గైనకాలజిస్ట్ సీకేఎం హాస్పిటల్ మాట్లాడుతూ సాధారణమైన ప్రజలనుండి ఉన్నతమైన చదువు చదివిన ప్రజలలో ఆడ,మగ అనే బేధం లేకుండా చూడాల్సిన మార్పు సమాజంలొ రావాలని తెలిపారు. గర్భస్థ పిండలింగ నిర్ధారణ కేంద్రాల వద్ద గర్భిణీ స్త్రీకి ఆమె కుటుంబ సభ్యులకు ఆడ,మగ అనే వ్యత్యాసం లేకుండా అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆమె సూచించారు.

లీగల్ అడ్వకేట్ రేవతి దేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు లేదా మిషన్లో ప్రత్యేకమైన చిప్ అమర్చి ఆ కేంద్రాల్లో జరుగు స్కానింగ్ లపై నిగా పెట్టడానికి ప్రభుత్వము చర్యలు తీసుకుంటే బాగుంటుందని తన అభిప్రాయమును వ్యక్తపరిచినారు. వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత లైన్స్ డిపార్ట్మెంట్ ద్వారా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలపై నిగా పెట్టాలని సూచించారు. మండల పరిషరాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలలో అవగాహన పెంచవలసిన అవసరం ఉన్నదని ,గైనకాలజిస్టుకు రేడియాలజిస్టులకు రి ఓరియంటేషన్ చేయవలసిన అవసరం ఉన్నదని వారి మనసులో మార్పు రానంతవరకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరగడం భ్రూణ హత్యలు జరగడం సమాజ వికాసానికి వ్యతిరేకమని తెలిపినారు .

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, గైనకాలజిస్టు డాక్టర్ కవిత, లీగల్ అడ్వకేట్ రేవతి దేవి, డిప్యూటీ డెమోలు అనిల్ కుమార్ ,నవీన్ రాజకుమార్ స్టటిటికల్ ఆఫీసర్ విజయలక్ష్మి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ఘనపూర్ మార్కెట్ కార్యదర్శిగా భాస్కర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో అసిస్టెంట్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జన్ను భాస్కర్ స్టేషన్ గణపురం మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందారు. ఈమేరకు శుక్రవారం వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీ బాయి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో అసిస్టెంట్ సెక్రటరీలుగా పనిచేస్తున్న జన్ను భాస్కర్ స్టేషన్ గణపురం మార్కెట్ కమిటీ కార్యదర్శిగా, శ్రీనివాస్ జనగామ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా, ఎండి లాషరీఫ్ కాటారం మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందారు.